
10-6-66

# ఆంధ్రసచిత్రవార పత్రిక



35 పైసలు


తప్పక చూడండి!
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ వారి
అగ్ని బరాట
సంగీతం. విజయాకృష్ణమూర్తి కొ॥ప్రొడ్యూసర్ B V శ్రీనివాస్
నిర్మాత దర్శకుడు B. విఠలాచార్య
పూర్ణా రిలీజ్




# ఆనాటి బాధ - నేటికో గాథ

మీకూ, నాకూ, అందరికీ కోరికలుంటాయ్—కాని అవి నెరవేరటం ఎంత కష్టం! ఒక్కసారి గతాన్ని పరిశీలిస్తే ఒకే ఆశ్చర్యంవేస్తుంది—నే నింతవాడి నెలా అవగలిగానా అని — ఆనాటి అల్లరి పిల్ల వాడ్ని — కన్న తలిదండ్రులు సైతం పీడవదిలితే చాలనుకునేవారు — చుట్టుప్రక్కలవారు చీదరించుకునే వారు — మరి ఈనాడో — ఇంటికివస్తే చూడటాని కెందరోవస్తారు — ఆదర్శ వ్యక్తిగా చెబుతుంటారు — మా తలిదండ్రుల కష్టాలు గట్టెక్కాయంటారు. ఈ అద్భుతమైన మార్పు ఎలా వచ్చిందో చెప్పలేను — గాని ఒకటిమాత్రం నిజం — రెండేళ్ళక్రితం — మానాన్న నన్ను 3 వ లైను, బ్రాడీపేట, గుంటూరులోనున్న రవి ట్యుటోరియల్ కాలేజీలో చేర్చారు. ఆ ఏడాది మెట్రిక్ ఫస్టుక్లాసులో పాసయ్యాను. ప్రీ యూనివర్శిటీలో చేరగానే ప్రభుత్వంవారు సంవత్సరానికి రు.750/—లు అప్పుయిచ్చారు. మా తలిదండ్రులకు కానీ ఖర్చు లేకుండా ప్రీ యూనివర్శిటీ మంచి మార్కులతో పాసయి యం. బి. బి.యస్.లో చేరబోతున్నా. అందుకే మా చెల్లెలని 2వ లైనులోని రవి బాలికా కళాశాలలోను, తమ్ముని 4వ లైనులోని రవి ఇంగ్లీషు మీడియం కాలేజీలోను చేర్పిస్తా. మరిచాను. మా ప్రిన్సిపాల్ C.V.N. ధన్ M.A మీకేమైనా అనుమానముంటే కృతార్థులైనవారిపేర్లు, నంబర్లుగల మా కాలేజీ ప్రాస్పెక్టసు చూడండి. వెళ్ళి హాస్టల్సు, లేబొరేటరీలు చూచిరండి. మీకు నచ్చితే చేరి నాలాగే అభివృద్ధి చెందవచ్చు.

# ఉత్తరాలు

## వైజ్ఞానిక వ్యాసాలు

"వైజ్ఞానిక గాథాశతి" 58 శీర్షికలో "పరమాణుభారాన్ని విశిష్ట ఉష్ణముతో హెచ్చవేసే 6.9 అన్న సంఖ్యవస్తుంది చూసుకో అన్నారు. డ్యూలాంగ్ పెటిట్యులు" అని వుండాది. కాని వాటిలబ్ధము 6.4 అని శాస్త్రవేత్తలు చెప్పినారు. కనుక రచయిత ఈ పొరపాటును గ్రహించ ప్రార్థన.

విజయకుమార్ (విజయవాడ)

## సీరియల్

ఈవారం వెలువడిన ఆంధ్ర పత్రిక వార పత్రికలోని "కరుణ" సీరియల్ ముగింపును జూచి చాలా బాధపడ్డాను.

కొందరు రచయితలు, తమ పాత్రల స్వభావాలను, అభిరుచులను తెలియజేస్తూ ఉంటారు. సాహిత్యమనునది జీవితానికి ప్రతిబింబంలాంటిదని కొందరు తమ రచనల ద్వారా వ్యక్తీకరిస్తూ ఉంటారు.

రచయిత శ్రీ కొండముది శ్రీరామచంద్ర మూర్తిగారు, ఇరువు రన్నదమ్ముల మధ్య యొక స్త్రీ పాత్రను సృష్టించి, తద్వారా సమాజపు స్వభావములను, నీతి నియమాలను పాఠకులకు చక్కగా తెలియజేశారు. కళంకములేని కరుణాపూరిత హృదయంతో పొగిపోతున్న యొక స్త్రీని, వ్యక్తియొక్క స్వభావ, గుణగణాలను తెలుసుకొనక, అసూయా ద్వేషములతో వివక్షణాజ్ఞాన రహితుడై బలిగొనుటయేగాక, లక్ష్మీకళలాంటి స్త్రీని బలిగొనిన ఫలితమును రచయిత చక్కగా తెలియజేశారు.

బలభద్రరామయ్య (మదరాసు)

## కథలు

ఎంత చిన్న స్టేషను (కేవలం క్రాసింగ్ స్టేషను) అయినప్పటికీ స్టేషనుమాస్టర్కి క్వార్టర్సు (ఇళ్లు) ఇస్తారు. ఇది పచ్చినిజం.

"......కొన్ని స్టేషన్లలో ఉండడానికి ఇళ్ళులేవు. ఇక్కడా అదే పరిస్థితి" అంటూ "రావణాసురుడు కూడా సీతని క్వార్టర్సు ఖాళీ లేక......" అని వ్రాశారు యర్రంశెట్టి శాయిగారు. కధ ఒకటి రాయాలని ఉబలాటంచేత రాశారు. అంతే!

శ్రీమతి అన్నపూర్ణారంగయ్య(గుంతకల్లు)●



Blue Seal
TALC

# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 10—6—'66
పరాభవనామ సం॥ జ్యేష్ఠమాసం బ॥ సప్తమి
సంపుటము: 58 సంచిక: 41
స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

**భారతదేశం**

| | పోస్టుద్వారా రూ. పై. |
|---|---|
| సంవత్సర చందా | 19.25 |
| 6 మాసముల చందా | 9.62 |
| 3 మాసముల చందా | 4.80 |

**ఇతరదేశాలకు**

ఓడమీద (Sea Mail)

| | |
|---|---|
| సంవత్సర చందా | 24.50 |
| అర్ధసంవత్సర చందా | 12.25 |

## రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. అటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.


సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

# మనలో మాట

'కొత్తరాతి యుగం' కాలంలో ప్రపంచంలో చాలా చోట్ల మొదలయిన 'వ్యవసాయ విప్లవం' మనుష్యజాతి చరిత్రలో అతి ముఖ్యమయిన ఘట్టాలలో ఒకటి అని చరిత్రకారులు చెప్తారు. ఆ తర్వాత మానవసమాజ స్వరూపాన్నే మార్చివెయ్యగల 'విప్లవాలు' కొన్ని జరిగాయి. 20వ శతాబ్దంలో, పాశ్చాత్యదేశాలలో, మానవజాతి పురోగమనానికి తోడ్పడగలిగే మరొక విప్లవం జరుగుతూ ఉందేమోననే అనుమానం మనకి కల్గుతూ ఉంటుంది. ఇదే కంప్యూటర్ (గణన యంత్ర) విప్లవం. ఈ విప్లవ స్వరూపాన్ని కొంత దాకా యంత్రాల్ని మామూలు పాఠకులకి పరిచయం చేస్తూ రాసిన తమ వ్యాసంలోనే డాక్టర్ మహీధర నళినీమోహన్‌రావుగారు చర్చించారు. ఇది అతిక్లిష్టమయిన వస్తువే అయినా రచయిత అందరికీ అర్థం అయ్యే పద్ధతిలో కంప్యూటర్ల మౌలిక సిద్ధాంతాల్ని వివరించారు. ఈ వ్యాసాన్ని మూడు భాగాలుగా వేస్తున్నాము. సాంకేతిక వివరాలకి సంబంధించిన బొమ్మలు రచయిత వేసినవే. కార్టూన్లు 'బాపు' వేసినవి. మనదేశంలో ఇప్పుడిప్పుడే పెద్ద వైజ్ఞానిక, పారిశ్రామిక సంస్థలు గణన యంత్రాలని బాగా వాడటం అలవాటు చేసుకుంటున్నాయని వింటూ ఉంటాము. [లైఫ్ ఇన్‌షూరెన్స్ కార్పొరేషన్‌లో వీటిని వాడరాదని ఒక వర్గంవారు ఆందోళన లేవతీస్తున్నారు.] చివరికి వ్యాపార పద్ధతులలో తర్ఫీదు ఇచ్చే సంస్థలలోనూ కంప్యూటర్లని గురించి విద్యార్థులకి చెప్తున్నారుట. ఆలోచనకి సంబంధించిన అతి ముఖ్యమయిన పద్ధతులని యాంత్రికంగా చేసే ఈ సాధనాలు నిజంగా 'ఆలోచించ' గలవా, ఒక నాటికి మనల్ని అవి పాలించటం ప్రారంభిస్తాయా, అన్న ప్రశ్నలని రచయిత తమ వ్యాసంలో చర్చించారు! కొంతకాలం కిందట అమెరికాలో ఒక గణన యంత్రంలోకి వేడెక్కకుండా ఉండేందుకు పంపే నీటిలో చిన్న చేపలు వెళ్ళి దాని కార్యక్రమాన్ని చెడగొట్టాయిట. వీటికి మాంసాహారం పడదని ఎవరో చమత్కరించారు! ఇటీవలే ఒక పెద్ద అమెరికన్ విమానంలో దాని చక్రాలని పనిచేసే కంప్యూటర్ తన కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వహించలేక పోవటంచేత ఆ విమానం నాశనం అయినంత పని అయింది.....

## విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'దైవశాసనం'లో దేవిక



అయ్యా నేను తమ సేవకుడ్ని
నేను నీ యజమానిని తెల్సా?
తారాసింగ్
సిక్కు స్టేట్ కోసం ఆందోళన
పంది బురద చ్ఛు.....
చైనాతో ఒప్పందానికి అమెరికా చేసిన సూచనకు పెకింగ్ సరైన ఆదరణ లభించలేదు.
చైనా
ఒప్పందానికి అమెరికా సూచన
కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం
ముఠా తగాదాలు

శ్రీకృష్ణ

# పౌరోద్యోగులకి తమ ప్రతిష్ఠ నిలబెట్టుకునే అవకాశం ఇవ్వాలి

ప్రణాళికా మంత్రి శ్రీ అశోక మెహతా వాషింగ్‌టన్‌నుంచి తిరిగివచ్చినప్పట్నించీ పార్లమెంటులోపలా, బయటా అనేక విషయాలు చెప్పారు. ఇంతక్రితం ఆయన గమనించిన విషయాలను విశదపరుస్తూ, మనస్సుల కలయిక అన్నది ఈ సంవత్సరానికి బడ్జెట్ సహాయం విషయానికి సంబంధించినదనీ, తర్వాత నాలుగు సంవత్సరాల బడ్జెట్ సహాయం విషయం నాలుగవ ప్రణాళికకు తన సంఘం పరిశీలించినమీదట ప్రపంచ బాంక్ నిర్ణయిస్తుందనీ శ్రీ మెహతా అన్నారు. ప్రస్తుతం సూచనలనుబట్టి ప్రపంచబాంక్ ప్రాజక్టుకు సంబంధించని సహాయాన్ని సిఫార్సు చేస్తానని శ్రీ మెహతాకు హామీ యిచ్చింది. అలా 1966—67 లో లభించే సహాయంలో భారతదేశం ఆసమయంలో చేసిన అప్పును తీర్చడానికి 30 కోట్ల డాలర్లు కూడ చేరిఉంటుంది.

అసలు ఈ ప్రాజక్టుకు సంబంధించని సహాయానికి రూపకల్పన జరిగింది భారతదేశంయొక్క దిగుమతులల్లో స్వేచ్ఛకుసహాయకారిగా ఉండటానికి. ఆ దిగుమతులుకూడా పరిశ్రమను సంబంధించిన ముడి పదార్థాలు, యితర నిర్వాహక పరికరాలు మొదలైనవి.

నాలుగవ ప్రణాళికలోని మొదటి సంవత్సరం పారిశ్రామికరంగాన్ని దృఢతరం చేయడానికీ, వ్యవసాయోత్పత్తులను అధికం చేయడానికీ పూర్తిగా వినియోగించాలని మాజీ ప్రధాని ఆశయం. ఇంకోవిధంగా చెప్పాలంటే 1666—67 లో కొత్త ప్రాజక్టుల ప్రారంభ మేమీ జరగదన్నమాట.

ఎగుమతులను ఎక్కువ చేయటం (కనీసం 20 శాతం) దిగుమతులరూపంలో లభ్యమవుతుంది. దిగుమతులలో స్వేచ్ఛ ఉండటం వల్ల ఈ దిగుమతి కోటాల ఉపయోగం క్షీణిస్తుంది. అది ఎగుమతులపై ప్రభావాన్ని చూపిస్తుంది. మరోవైపునుంచి చూస్తే దిగుమతులలో స్వేచ్ఛ ఉండటంవల్ల ఉత్పత్తి అధికం కావటానికీ, ఎగుమతులను ఎక్కువ చేయటానికీ సులువుగా ఉంటుంది.

ప్రస్తుతం 4 శాతం వున్న అభివృద్ధి కనీసం సంవత్సరానికి 6.5 శాతానికి తీసుకు వస్తేగానీ సాంఘికన్యాయం, ప్రాదేశిక సమన్వయం సాధ్యపడటానికి చాలా తక్కువ అవకాశాలున్నాయనే మూడేళ్ళనాటి సిద్ధాంతానికి మళ్ళీ శ్రీ మెహతా తిరిగి వచ్చారు.

ఇంతకుముందు చెప్పినట్లు 1966 వ సంవత్సరం ఉత్పత్తి సంవత్సరం.ఇది కార్మిక సమస్యలను, హర్తాళ్‌లను, 'గోస్లో' ఉద్యమాలనూ ప్రదర్శిస్తున్నది. దేశంలోఉన్న వనరులమీదగానీ, విదేశీ సహాయంపైగానీ అభివృద్ధిరేటు పూర్తిగా ఆధారపడి ఉండదన్న విషయాన్ని శ్రీ అశోక మెహతా అంగీకరించాలి. వాస్తవంగా మూడవ ప్రణాళిక అంచనాలను దేశంలోని వనరులు మించి పోయాయి. కానీ అభివృద్ధి రేటుకూ, దానికీ ఎలాంటి సంబంధమూ కన్పించటంలేదు. అభివృద్ధిరేటుకూ, క్రమశిక్షణ, నిర్విరామకృషికీ అవినాభావ సంబంధముంది. కానీ ఆ రెండే దేశంలో ప్రస్తుతం తక్కువైనాయి.

ఈ పరిస్థితిలో ప్రధానమంత్రి చెప్పిన మాటలు మలయమారుతంలా మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించాయి. ప్రధాని యిటీవల వో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ముఖ్యమైనవి అయిన ఉక్కు, ఎరువులు, నూనె, భారీ యంత్రాలు మొదలైన పరిశ్రమల విషయంలో సరైన పెట్టుబడిని రూపొందించడానికి తన ప్రభుత్వం ప్రణాళికను తయారు చేస్తున్నదని అన్నారు. ఈ రంగాలలోని పెట్టుబడి మార్కెట్ పరిస్థితులకు వదలివేయకూడదు. ప్రభుత్వ రంగమే దీన్ని గురించి శ్రద్ధ తీసుకోవాలి.

చెకోస్లోవేకియా సహకారంతో "ప్లేట్ అండ్ వెసల్స్" షాప్, అలాంటిదే మరొకటి రుమేనియా సహకారంతో జరిగేయత్నాన్ని కూడా ఆమె సూచించారు.

* * *

పార్లమెంటు బడ్జెట్ చర్చ ముగిసింది. దీనికి 423.57 గంటలకాలం వినియోగింపబడింది. 63 సమావేశాలు జరిగినయి. ప్రారంభంలో 29 బిల్లులతో ఈ చర్చ మొదలైంది. చర్చలో ధన సంబంధమైన తొమ్మిది బిల్లులతో సహా 19 బిల్లులు అంగీకరింపబడ్డాయి. చర్చలో శాసన సంబంధమైనవి ఎనిమిది బిల్లులు. అందులో రెండు గత చర్చలలోనుంచి తీసుకురాబడినవి. మొత్తం 30 బిల్లులు పరిష్కరింప బడకుండా అలాగే ఉండిపోయినవి. వాటిలో 27 బిల్లులు యిదివరకటి చర్చనుంచి పరిష్కారం కాకుండానే ఉండిపోయినవే. ప్రభుత్వం ఒక కొత్త శాసన సంబంధమైన కార్యక్రమాన్ని ఏర్పరిచింది. అందులో 26 బిల్లులు ఉన్నాయి. వాటితో 9బిల్లులు ఆమోదాన్ని పొందాయి. మూడు అలాగే వదిలివేయబడినాయి. మిగతా వాటినిగురించి అసలు ప్రస్తావనే జరగలేదు.

రెండునెలలుగా బడ్జెట్ ఫైనాన్సు బిల్లు లోక్‌సభలో పడిఉన్నా విషయం వాస్తవం. కొన్ని సంవత్సరాలు జరిగినా గ్రాంట్స్ విషయానికి సంబంధించిన కోరికలు ఇంతవరకూ చర్చింపబడనేలేదు.

# న్యూఢిల్లీ లేఖ

మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై మెమొరాండంను సమర్పించడం శీతాకాలం చర్చకు తుదిరంగం అయింది. ఒక సీనియర్ పౌర ఉద్యోగి సస్పెండ్ చేయాలన్నది బడ్జెట్ చర్చకు తుది అంకం అయింది. ఆ సివిల్ ఉద్యోగి, సర్దార్ స్వరణ్ సింగ్ మంత్రిత్వ శాఖ సెక్రటరీ. ఆ అధికారిని కాపాడేందుకు ఆర్థికమంత్రి కలగజేసుకున్నారు.

"అమలులో ఉన్న నిబంధనల ప్రకారం పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నివేదికను ఉక్కు మంత్రిత్వశాఖ ప్రభుత్వం పరిశీలిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల సారాంశాన్ని పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీకి తెలియచేయటం జరుగుతుంది. ఆ చర్యలు తర్వాత పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నివేదికలలో చేర్చబడతాయి. వాటిని పార్లమెంట్ముందు ఉంచుతారు. ఇనుము — ఉక్కు మంత్రి కమిటీ నివేదికలకు, సిఫార్సులకు పూర్తి గౌరవాదరణలు లభిస్తాయని నేను అనుకొంటున్నాను.

అది జరిగేటంతవరకూ అందుకు సంబంధించిన ఆ అధికారి విషయంలో తుది నిర్ణయం తీసుకోడం అంత సమంజసంగా ఉండదని ఆర్థికమంత్రి చెప్పారు.

"దానికి తగిన మర్యాదను—, గౌరవాన్ని ఇస్తూ వే నానా విషయం బాగా నమ్మాను అని నేను గట్టిగా చెప్పాలి. చెప్పేందుకు నాకు అర్హత కూడా ఉంది. ఆ పెద్ద మనిషి నిజాయితీ అతని పరోక్షంలో వివాదానికివచ్చింది. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ పరీక్షించినవ్యక్తి ఆయనకాదు. ఎవరో సంబంధం లేని యితర వ్యక్తులు కొందరు పరీక్షింపబడ్డారు. కనీసం తన్ను తాను కాపాడుకోడానికి కూడా ఆయనకు అవకాశం యివ్వలేదు.

"పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఒక పరిష్కారానికి వచ్చినట్లు దానిపై ఆధారపడిన కొన్ని డాక్యుమెంట్లను సమర్పించటం జరిగింది. కానీ ఆ పరిష్కారాలు సరైనవో సరైనవికావో తర్వాత జరిగే పరీక్షలవల్ల తెలుస్తుంది."

# న్యూఢిల్లీ లేఖ

శ్రీ చౌధురి యింకా యిలా అన్నారు; “కాబట్టి ఈ విషయంలో విచారణ అవసరం. ఉక్కు మంత్రిత్వశాఖ, అందుకు సంబంధించిన మంత్రిత్వశాఖ, ప్రభుత్వం విచారణల అనంతరంకాని 30 సంవత్సరాలు పని చేసిన ఓ అధికారిని అల్లరిపాలు చేయడం న్యాయంకాదు. ఆయన నిజాంబు తిని రుజువు చేసుకోడానికి అవకాశం ఇవ్వాలి.”

ఆర్థికమంత్రి “సరైన పద్ధతిలో పరీక్షించినమీదటకాని నే నేవిధమైన చర్యా తీసుకోను” అని కూడా అన్నారు.

“పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నివేదికలో సూచింపబడిన ఈ అంశంతప్ప తన సేవా ధర్మంలో యింతవరకూ నిజాయితీపరుడుగా నడుచుకుంటూ, న్యాయమార్గంలో పయనిస్తున్న ఆయనను గురించి “గుస గుస” లాంటిది కూడా వినిపించలేదు. ఇలాంటి వ్యక్తిని బహిష్కరించటం, అన్నది నా ఉద్దేశ్యంలో పెద్దతప్పు.

“అతని భవిష్యత్తును, అభివృద్ధిని నిరోధించే ఏ సూచననూ నేను మనస్ఫూర్తిగా అంగీకరించలేను. నేను సభముందు పూర్తిగా ఆలోచించిన తర్వాతనే దీన్ని ఇలా చెప్తున్నాను. సభకు అసంతృప్తికరమైనాసరే సభలో నేను చెప్పినది తప్ప యింకేరకమైన రక్షణా లేని ఆ ఉద్యోగిని నేను కాపాడిల్సి ఉంది” ఈ సంఘటన సర్వీసెస్‌లో ఎంతో అసంతృప్తిని రేకెత్తించిందని చెప్పటంలో అతిశయోక్తి లేదు.

స్వాతంత్ర్యానంతరం సివిల్ సర్వీస్ అసోసియేషన్— లేదంటే దానికి ప్రభుత్వంమీద ఉన్న నమ్మకమే కారణం. అసలు సర్వీసెస్ అన్నది పరిపాలనావిధానానికి కవచం లాంటిది. దేశం, దాని మంచిని కోరేవారు ఆర్థిక మంత్రికీ, బుజావర్తనగల, భారత ప్రభుత్వంలో ఉన్న కార్యదీక్ష గల పౌర ఉద్యోగులతో ఒకరైన ఆ అధికారికి అండగా నిలబడబోరని ఆశించవచ్చు. నిలుస్తారుకూడా.●


పుష్పం వంటి తాజాగా
సువాసనగా...
For natural freshness
Himalaya
Bouquet
Talcum Powder
వుండుటకు హిమాలయా బుకే
టాల్కమ్
పుష్ప-పరిమళం, గంటల కొలదీ, అలాగే మీరు వుండగోరుదురు. సహజం! కాబట్టి? మీరు అత్యుత్తమ టాల్కమ్ పౌడర్ కావలెను. పట్టు వంటి మృదువైనది, మరి ఎన్నుకొనుటకు 5 ఆకర్షణీయమైన సువాసనలలో వున్నది ప్రతిదీ మనోహరమైన రంగుల డబ్బిలో గలదు. కాబట్టి? హిమాలయా బుకే టాల్కమ్ అడగండి. సహజమే!
5 వివిధ సువాసనలలోగల టాల్కమ్ ఇది ఒక్కటే
...ప్రతిదీ వేర్వేరు ప్రత్యేక డబ్బిలో గలదు
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి

# 'నా అక్షరాభ్యాసం తెలుగు ఓనమాలతో ప్రారంభమయింది'-భక్తవత్సలం

గత అర్ధ శతాబ్దంనుంచీ మద్రాసులో ఆంధ్రుల సాహిత్య, సాంస్కృతిక, కళా వికాసాలకు దోహదం కలిగిస్తున్న చెన్నపురి ఆంధ్ర మహాసభ స్వర్ణోత్సవానికి మే 24 వ తేదీన స్థానిక విక్టోరియా పబ్లిక్‌హాల్లో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ప్రారంభోత్సవం చేశారు.


ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో రూపొందించిన స్వర్ణోత్సవ సంచికను మద్రాసు మాజీ ప్రధాన న్యాయాధికారి డాక్టర్ పి. వి. రాజమన్నార్ విడుదల చేశారు.

శ్రీ ఘంటసాల ప్రార్థనాగీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సభ అధ్యక్షులు శ్రీ సోమ రాజులు ముఖ్యమంత్రులకు, డాక్టర్ రాజమన్నార్, తదితర ఆహ్వానితులకు స్వాగతం పలికారు. అనంతరం సభ ఉపాధ్యక్షులలో ఒకరైన శ్రీ గిరి ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఇతర ప్రముఖులు స్వర్ణోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పంపిన సందేశాలను సభికులకు తెలియజేశారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, "యాభై సంవత్సరాల క్రితం ఈసభ గొప్ప నాయకులచే ప్రారంభింపబడింది. అప్పటినుండి సభ సమిష్టి మద్రాసురాష్ట్రంలో ఉండి, ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కూడా



'భేదభావం లేకుండా ఆరుభాషలు నేర్చుకోడానికి ప్రభుత్వం అవకాశాలను కల్పించింది'



'ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ మద్రాసు-రాష్ట్రానికి చిన్నతమ్ముడులాంటిది'

జయప్రదంగా కొనసాగుతున్నది. భాషా ప్రయుక్తంగా తమిళవాడు, ఆంధ్రులు విడిపోయినప్పటికిభాషా భేదం ఏమీలేదు. నా అక్షరాభ్యాసం ఓనమాలతో (తెలుగు) ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కూడా భేద భావం లేకుండా ఇంగ్లీషు, తమిళంతోబాటు ఆరు భాషలు నేర్చుకొనటానికి ప్రభుత్వం అవకాశాలను కలిగించింది నగరంలోని సంస్కృతికి ఎంతో దోహదకారిగానున్న చెన్నపురి ఆంధ్ర మహాసభ దిన దినాభివృద్ధి అయి ముందు ముందు కూడా యితోధికంగా సేవ చేయగలదని ఆశిస్తున్నాను" అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో "ఉత్సవానికి ప్రారంభోత్సవం చేయడానికి శ్రీ భక్తవత్సలంగారు రావటం ఎంతో సంతోషంగా ఉంది ఆంధ్ర విడిపోయినప్పటికీ సభ మద్రాసు నగరంలోవుండి ప్రభుత్వంవారి విశ్వాసాన్ని చూరగొన్నది మద్రాసు అభివృద్ధికి అందరితోబాటు తెలుగు వారు కూడా కృషి చేశారు. అందువల్ల యిక్కడ ఏమి చేసినా పెద్దలుకానీ, ప్రభుత్వంకానీ సహకరించవలసిన అవసరం ఉందని చెప్పవలసివుంది మద్రాసు, ఆంధ్ర విడిపోయిన తర్వాత కూడా స్నేహంగా ఉండి సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకుంటున్నాము మద్రాసులో తెలుగువారు కూడా యిరుగు పొరుగు వారికి, ప్రభుత్వానికి దూరంగా ఉంటున్నందుకు సంతోషంగా ఉంది. అల్ప సంఖ్యాకులమీదే అయిక్యత ఆధారపడిఉంటుంది ఆంధ్రప్రదేశ్‌లో అనేక మంది అల్ప సంఖ్యాకులు ఉన్నారు వారిందరికీ వారి వారి భాషలలో బోధన జరగటానికి ఆంధ్రదేశం ఎంతో వెసులుబాటు అవకాశాలను కల్పించింది. అల్ప సంఖ్యాకులలో ఎవ్వరినుంచీ వ్రాతమూలకంగాగానీ, నోటి మాటలతోగానీ యింతవరకూ ఎలాంటి ఫిర్యాదూ లేదని చెప్పటానికి గర్విస్తున్నాను. మద్రాసురాష్ట్రం కంటే ఆంధ్రరాష్ట్రం వైశాల్యంలో రెండింతలు ఉంది. వనరులుకూడా ఉన్నాయి కానీ ఆర్థికంగా మాత్రం చిన్నతమ్ముడులాంటిది వనరులను వినియోగించడానికి కృషి జరుగుతుంది కొంతవరకూ అది ఫలించింది కానీ యింకా జరుగవలసింది చాలా ఉంది ఆంధ్రులు ఏ రాష్ట్రంలోఉన్నా అక్కడికివారికీ, ఆ ప్రభుత్వానికి దగ్గరగాఉండి మంచిఖ్యాతిని యినుమడింపజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు.

ముఖ్యమంత్రులిద్దరికీ మద్రాసు, ఆంధ్రులకు సంయుక్త ఆర్థికాభివృద్ధి సంస్థ ఒకటి ఉండటం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అంతర రాష్ట్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, రవాణా ప్రాజక్టుల నిర్వహణకు అది ఎంతో సహకరిస్తుందని సభ అధ్యక్షులు సూచించారు

వాస్తవంగా ఆలోచించినా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలో సరైన ప్రాతినిధ్యంలేదు మద్రాసును గురించి చెప్పాలంటే దక్షిణ భారతానికంతటికీ కేంద్రం అని అనవచ్చు ఆర్థికంగా మద్రాసురాష్ట్రం ఎంతో ముందంజ వేసింది ఆంధ్రప్రదేశ్ ఎంతో వెనుకబడి వుంది మద్రాసు ఆంధ్రులకుసంయుక్త ఆర్థికాభివృద్ధి సంస్థను ఏర్పరచటం అన్నది ఎంతో ఉపయోగాన్ని సూచిస్తుంది

సభ కార్యదర్శి శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది

—మాధవ్.




## 2

వారికి కొంచెం దూరంలోనే సంథాగారం వెలుపలికివచ్చి వచ్చినవాళ్ళతో మాట్లాడుతూ మహానాముడు వస్తున్నాడు. ఒక రథాన్ని చూచి అతడు అదరిపడ్డాడు. "ఆఁ, నా రథం ఇక్కడికి ఎక్కడినుండి వచ్చింది? నేను జీవకుడి రథం మీదగదా వచ్చాను?"

ఇంతలో మబ్బు చాటు నుండి వచ్చిన చంద్రుడు ప్రకాశించే లాగ రథానికి ముందు భాగం నుండి ఆమ్రపాలి ముఖం ప్రకటితమయింది. ఒక్కక్షణంలో ఆ చుట్టుప్రక్కలందు నిలబడిన వారంతా మాట్లాడ్డం మానేశారు. వారు ఆమ్రపాలి వైపు రెప్ప వాల్చకుండా చూడసాగారు.

ఇంతరూపం, ఇంత అందం! అస్ఫుటమైన ఇటువంటి ఔవ్వనం! హృదయ కంపనాన్ని యిమడింప జేసే యీ వర్తకి!— కవుల కావ్యం నుండీ, కథకుల వర్ణన నుండీ, కళావంతుల చిత్తరువు నుండీ వెలువడ్డ కాంతి, సౌందర్యముల సారంలాగ ఈ సుందరి చిత్త విభ్రమం కలిగించే సౌందర్యాన్ని వెదజల్లుతూ రథం మీద నిల్చి వుంది. వివాహితుడైన చిరంజీవి కూడా ఈ అద్భుతమైన ఆమ్రపాలిని చూస్తూ నిల్చున్నాడు. శ్రేష్ఠుడూ, పరాక్రమవంతుడూ, వీరుడూ అయిన ఆమ్రపాలి సోదరుడు ఆనందుడు కూడా ఆమె దగ్గర నిలబడ్డాడు.

రథాన్ని సమీపించి ఆమ్రపాలినీ, ఆనందుణ్ణి చూచి మహానాముడు ఇలా అన్నాడు:

'ధూర్తులారా, ఇంతలోనే మీరు నంది గ్రామం నుండి వచ్చేశారా?'

మహానాముడింకా తన వాక్యాన్ని పూర్తి చేయనేలేదు. ఇంతలోనే ఒక రథం అతి వేగంతో వచ్చి పాలి రథాన్ని రాసుకుంటూ ముందుకు సాగిపోయింది. రథ చోదకుని చేతులు కళ్ళెంలో చిక్కుబడి ఉండగా ఉన్మత్తమైన అశ్వాలు నిండు శక్తితో పరుగెడుతున్నాయి.

ఒక్కక్షణంలో పాలి తిరిగి తన రథమెక్కింది. 'అవును కాదు' అను శబ్దం వెలువడ్డానికి ముందే ఆమె తన రథాన్ని ఆ రథం వెనుకపోనిచ్చింది. కొంతదూరం పోయాక ముందుపోతున్న రథానికి ఒక చక్రం ఊడిపోయింది. పాలి తన గుర్రాల్ని పరుగెత్తించింది. అవి పరుగెత్తాయి. రథ చోదకుడితోపాటు ముందున్న రథం తూలి క్రింది గోతిలో పడ్డానికి ముందే పాలి అశ్వాల్ని పట్టుకుంది. కాని, రథం ఆగేటప్పుడు ఒక రాతికి తగుల్కొని అది తూలి పడింది. రథ చోదకుడు తలక్రిందుగా నేల మీద కూలి సొమ్మసిల్లాడు.

సంథాగారం సభ్యులు రథం దగ్గరకు పరుగెత్తి వచ్చారు. గుంపును చీలుస్తూ చిరంజీవి శీఘ్రంగా విరిగిన రథం దగ్గరకు వచ్చి పాలి ఒళ్ళో పడియున్న యువకుణ్ణి చూపిస్తూ ఎదుట నిలబడిన అభయరాజుతో 'ఇతడే నా మిత్రుడు' అన్నాడు.

చిరంజీవి తిరిగి క్రింద కూర్చుని ఉత్తరీయంతో విసురుతూ, 'సుధీరా, కళ్ళు తెరువు, చూడు సోదరా' అన్నాడు.

సుధీరుడు కళ్ళు తెరచాడు. చిరంజీవి వికసిత వదనాన్ని తిలకించాడు. సమీపంలోనే తన కళ్ళ యెదుట ఒక అద్భుతమైన సౌందర్యవతిని చూచి స్తబ్ధుడయ్యాడు.

'ఈమె ఆమ్రపాలి, నీకు ప్రాణదానం చేసే ఆమ్రపాలి' అనే చిరంజీవి మాటలు అతని చెవిని బడ్డాయి.

ఆమ్రపాలి పేరు వినగానే సుధీరుని కళ్ళ యెదుట అంధకారం ఆవరించింది. పాలిని చూచి మందహాసం చేయడానికి ఉంకిస్తూ అతడు మళ్ళీ ఆమె ఒడిలో పడ్డాడు. చిరంజీవి అతణ్ణి లేవదీశాడు.

మహానాముడు పాలి రథం మీద కూర్చోడానికి వెళ్ళుతుండగా అభయరాజు అతణ్ణి అడ్డగించాడు. 'మహారాజా, చాల దినాల నుండి నిరాకరిస్తూనే ఉన్నావు. కాని నేడు నా ఆహ్వానం అంగీకరింపక తప్పదు. నేడు 'లేదు' అనేమాట వినకూడదు.'

'వస్తాను, అభయరాజా, తప్పక వస్తాను.'

'ఎప్పుడు? రేపు సూర్యాస్తమయమయ్యాకా?'

మహానాము డధికంగా మాట్లాడలేదు. మందహాసం చేస్తూ తల పంకించి అతడు రథం మీద ఆసీనుడయ్యాడు. అభయుడు నవ్వి అతణ్ణి చూస్తూ వెక్కి తప్పుకున్నాడు. అప్పుడు అభయరాజు తన తండ్రిని చూడకుండా తన్నే చూస్తూండడం ఆమ్రపాలి కనిపెట్టింది. ఏదైనా ఒకభయంకరమైన విషసర్పం ధ్వని తన వైపురాగా దాన్ని దూరం చేయడానికి కోరుతోందో అన్నట్లు ఆమె తన శరీరం ఒక వైపుకు ముడుచుకొని గుర్రాల్ని కొరడాతో గట్టిగా కొట్టింది. ఆనందుడు అదరిపడ్డాడు. మహానాముడూ అదరిపడ్డాడు. రథం పరుగెత్తి సాగింది.

అభయరాజు దూరంగా పోతున్న పాలి రథాన్ని చూస్తూ నిలబడ్డాడు. అతని వేళ్ళు మొలకత్తి మీద మెల్లగా నాట్యమాడుతున్నాయి. అతని కళ్ళల్లో వర్ణింపరాని భావం ద్యోతమానమవుతోంది.

తన చెంతనే నిల్చియున్న రథంలో చిరంజీవి సుధీరుణ్ణి నిద్రపుచ్చాడు. సుధీరుడు మూర్ఛలో మునిగి ఉన్నా పాలిని చూడ్డం వల్ల ఉత్పన్నమైన చిరునవ్వు అతని ముఖం నుండి దూరంకాలేదు.

*    *    *

'నీ భార్య నిన్ను కలుసుకుంటే నువ్వామెను సరిగా గుర్తింపగలవా?'

'ఏమిటా ప్రలాపం, సంజయా! నెలల కొద్దీ మేము కలిసి ఉన్నాం. అటువంటప్పుడు నేను ఆమెను గుర్తించలేనా? గ్రామానికి రాగానే నీకు మతిపోయిందా ఏమిటి? ఏడేళ్లలో ఆమె శరీరం ఎంత మారి ఉంటుందో కదా?'

'ఆమె పాలి వెంట ఉన్నదని నీకు నమ్మకముందా?'

'ఆ, ఉంది. మన రాజ పురోహితుడు ఆమెను చూచాడు. మన మంత్రిసత్తముడూ ఆమెను చూచాడు. ఇక్కడకు వచ్చిన ప్రతిమాగధియ వ్యాపారీ పాలితోపాటు నా రేవాను కూడా ప్రశంసించడాన్ని మహారాజ బింబిసారుడు మరవలేదు.' 'ఊరుకో. మనం వైశాలిలో ప్రవేశించాం. మనం ఇక్కడికి మారువేషాల్లో వచ్చామన్నమాట మరచిపోకు. ఈ యువకులు మహారాజా బింబిసారుని మనుష్యులని ఎవరికైనా అనుమానం కలిగితే మన వక్షాలు బల్లెంతో చేధింపబడి వట్లే అనుకో. లిచ్ఛవీయుల ప్రేమా, బాణం ఏ భేదం లేకుండా లక్ష్యాన్ని చేరగలవనీ, అవి అకుంఠితాలూ, హృదయవిదారకాలూ అనీ నీకు తెలుసును గదా. అవి ఒకసారి స్పృశిస్తే ప్రాణం తోటే విడుస్తాయి.'

'లిచ్ఛవీయులకు మనం శత్రువులం అని నేను బాగా ఎరుగుదును. కాని రేవాని చూడడం పొసగనప్పుడు నేను ఇక్కడికి రావడమెందుకు? నీవు నన్ను ఇక్కడికి ఈడ్చుకొని వచ్చావు. రేవా నన్ను పిలిచినట్లు నీవు బాగా ఎరుగుదువు కదా?'

'అవునవును. మన రాజపురోహితుని తమ్ముడు అబద్ధమాడతాడా? రేవాను చూడగానే మాట్లాడకు సుమా. నేను మీ యిద్దరికీ పొత్తు కలుపుతాను.'

'సంజయా, నేను పల్లెటూరి వాణ్ణని ఒప్పుకుంటాను. కాని పాలిని చూడ్డానికి నీవు ఇంతగా ఎందుకు ఆకుల పడుతున్నావో నాకిప్పటివరకూ అర్థంకాలేదు. నీవు అధ్వర్యు బ్రాహ్మడివి. నీకు పాలితో ఎన్నటికీ వివాహం కాజాలదు.'

'వివాహం ఎవరిక్కావాలి?'



# ఆమ్రపాలి

'అయితే నువ్వు ఘోరమైన పాపం చేస్తున్నావు. నీతో పెండ్లి పొసగని కన్యను ప్రేమిస్తావా? సంజయా, నీవు పిచ్చివాడవు.'

'పాలి కోసం పిచ్చివాడు కాక మానేవాడెవడు?'

'శీఘ్రంగా ఆమెకు వివాహం చెయ్యాలి.'

'ఆమె తండ్రి కూడా యిదే కోరుతున్నాడు. కాని పాలి పెళ్ళాడలేదు'.

'సంజయా, మగధవాసులంతా నీ బుద్ధికి సరిపోరు. దానికి నేను గర్వపడుతున్నాను. రాజనైతికమైన ఎత్తుగడల్లోనూ, కూటనీతిలోనూ నువ్వు నిపుణుడవు. నీవు విద్యావంతుడవు. బ్రాహ్మణ్ణి అయినా నేను మూర్ఖుణ్ణి. కాని నువ్వు ఒకప్పుడు ఒక మోటు మాట అంటావు. అప్పుడు నావంటివాడికి కూడా నిన్ను మూర్ఖుడనే కాక 'గాడిద' అని అనవలసి వస్తుంది.' ఇలా అని బ్రహ్మదత్తుడు మహాపండితుణ్ణి ఓడించినంత సంతోషంతో నవ్వాడు. కొంచెం సేపయ్యాక నువ్వు ఆపి యిలా అన్నాడు: 'పాలి అందమైంది. యువతి. రూపరాశి. ఈ భారతదేశంలో ఒకమూల నుండి ఇంకొక మూలవరకూ ప్రఖ్యాతి పొందింది. అయినా 'పాలి వివాహమాడజాలదా' అని నీవంటున్నావు'.

అంతిమ వాక్యమంటూ బ్రహ్మదత్తుడు స్వరం ఒక్కసారిగా హెచ్చించాడు. కాని సంజయుడు దాన్ని అంతశక్తితోటీ అణచి 'అవును' అన్నాడు.

'ఎలాగని?' అని బ్రహ్మదత్తుడు అడిగాడు.

'పాలి ఒక్కర్తె. కాని, ఆమెను వివాహమాడ గోరేవారు పెక్కుమంది. కాబట్టి పాలి వివాహమాళ్ళదు.'

'ఓహో!'

'కాని పాలిని ప్రేమించనివాడు యువకుడు కాడు.'

'ఓహో!'

'పాలికై తన జీవితాన్ని వంచించనివాడు మనుష్యుడు కాడు.'

'ఆ!'

'పాలిని చూడనివాడు ప్రపంచంలో దేనినీ చూడలేదు. పాలి నిరుపమానమైన ఏకైక సుందరి.'


'సంజయా, చూడు. నేను నిజంగా మూర్ఖుణ్ణే. ఇంత పెద్దవిషయం నాకర్థమవడంలేదు. కాని నీ వాడే మాటల్ని బట్టి నేనూ పాలిని ప్రేమించ సాగానేమో అని సంశయం కలుగుతోంది.'

'విచారించకు. ప్రేమ నీ దగ్గరకు రావడానికి ముందే శ్వాస ఆడక చస్తుంది. అంచేతనే నిన్ను మహాశివుడవంటున్నాను.'

'నీ వేమంటే అను. పాలిని చూడనిదే మాత్రం నేనుండలేను. ఆ పాలి ఎలాంటిదో కాని, ఆమెను చూచినవాడు ఆమెకై పిచ్చివాడయిపోతాడు. ఓ పాలీ...!' అని బ్రహ్మదత్తుడు గట్టిగా అరచాడు. అతని నోరు తెరచే వుంది. సంజయుడు కలవరపడి 'ఏమి?' అని అడిగాడు.

వైశాలికి చివరిభాగంలో ఉన్న నూతిలో నీరు తోడుకుంటున్న వారివైపు బ్రహ్మదత్తుడు వేలు చూపించాడు. నూతి దగ్గరకు యవ్వనం వెల్లువగా పరుగెత్తి వచ్చిందా అన్పట్లుంది. చేతులు పైకీ క్రిందికీ ఆడిస్తూ నూతిలోంచి నీరు తోడేటప్పుడు సన్నని ఉడుపుల నుండి వాళ్ళ మనోహరమైన అవయవాలు ఆకర్షిస్తున్నాయి. తల మీద పాత్ర ఉంచేటప్పుడు ఒకరి పీన పయోధర మండలం, వేరొకరి చంచల పాదాలూ, హృదయాన్ని ఛేదించే మరి యొకరి వంకర చూపులూ, ఇంకొకరి సగం విచ్చిన పెదవుల మీద నాట్యమాడే మందహాసమూ బ్రహ్మదత్తుని వంటి మూర్ఖుణ్ణి, సంజయుని వంటి చతురుణ్ణి కూడా నేల కలపడానికి తగినవి.

నూతికి చుట్టుపక్కల కొంచెం దూరం నుండి వైశాలిలోని యువకులెందరో యీ సుందరులను చూస్తున్నారు. కాని ఇన్నింటి కన్నా విచిత్రం ఏమంటే, ఒకరిద్దరు యువకులు నీళ్ళు తోడుతున్న సుందరిని రాళ్ళతో కొడుతున్నారు. బ్రహ్మదత్తుడు దీన్ని చూపించడానికి సంకేతం చేశాడు. తెలియకుండానే సంజయుడు నీళ్ళు తోడే వనితల నుండి దృష్టిని రాళ్ళు రువ్వే వారిపై పోనిచ్చి, 'ఇందులో ఆశ్చర్యపడ్డానికేముంది;


బలము మరియు శక్తి కోసం!
Bournvita
THE IDEAL FOOD
STRENGTH AND
బోర్న్‌విటా పోషకత్వమునకు సముచితమైనది.
కండరములు మరియు టిస్యూలను బలపరచుటకు ప్రోటీన్‌లు,
బలము మరియు శక్తి కోసం కార్బోహైడ్రేట్‌లు, ఎముకలను
దృఢముగా చేయుటకు ఖనిజ లవణములు మరియు ఆరోగ్యమునకు
అతి ముఖ్యమైన విటమిన్‌లు మీకు లభించును. బోర్న్‌విటా
తయారి చేసుకోవడం సులభం మరియు అది రుచిగా కూడా ఉండును!
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

# ఆమ్రపాలి

ఇది యిక్కడి ఆచారం' అన్నాడు.

ఈ మాటను తను ఒప్పుకొన గోర లేదు అన్నట్లు బ్రహ్మదత్తుడు కళ్లు పెద్దవి చేసి 'బాలికల్ని రాళ్లతో కొట్టే ఆచారమా?' అన్నాడు.

'అవునవును. రాయి తగలగానే నీళ్లు తోడే సుందరి రాయి విసరే వానివైపు చూస్తుంది. ఇష్టమైందా సరేసరి. లేక పోతే స్త్రీలు కోపించడానికి ఎంతసేపు నడుతుంది? ఈ విషయంలో స్త్రీ ఎవ్వర్నీ ప్రార్థించదు, పిలవదు. ఇది స్వాతంత్ర్య ప్రియుల దేశం.'

'ఈ లిచ్ఛవీయులు కూడా విచిత్ర మైన వాళ్లే. భయంకరులు వీళ్లు.'

'పదిలబదిగా ఏమిటి గొణుగుతున్నావు?' అని సుధీరుడు బ్రహ్మదత్తుణ్ణి అడిగాడు.

'అధ్వర్యుడా, ఇక్కడి స్త్రీలు ఇంత అంద గత్తెలూ, యువకులు ఇంత వీరులూ అయి నప్పుడు పాలి వాళ్లదెలా అవుతుంది? ఈ పాలిని చూడందే నా మనస్సుకి ఊరట కలి గదు.'

'అరే', అని సంజయుడు అకస్మాత్తుగా అరచాడు. బ్రహ్మదత్తుడు ఉలికిపడ్డాడు. సంజయుడు బ్రహ్మదత్తుణి తన వైపు లాగాడు. విద్యుత్ప్రవాహం లాగ ఒక్కరథం ఒక్కక్షణంలో వారి సమీపంనుండి వెళ్లి పోయింది. ఇద్దరూ మాటలేక రథం వంక చూడసాగారు.


రాళ్లు రువ్వే ఆ యువకులు రథం వైపుగా కొంత ముందుకు సాగి తమతో తాము వినోదపూర్వకంగా మాట్లాడుకోడం ప్రారంభించగానే పాలి తమ దగ్గర నుండే వెళ్లినట్లు వాళ్లిద్దరికీ తెలిసింది. కంగారు వల్లా, కళ్లు తిరిగి క్రిందపడతానేమో అను భయం వల్ల బ్రహ్మదత్తుడు నేల మీద కూర్చుండగా సంజయుడూ అలాగే చేశాడు.

వాళ్లు పాలిని చూశారు. అపూర్వం, అద్భుతం, అనుపమం అయిన సౌందర్యం వాళ్ల దగ్గరకువచ్చి అంతర్హితమయింది.

(సశేషం)

# పెప్సొడెంట్ యొక్క ఇరియమ్ ప్లస్

## మీ పళ్లను శుభ్రపరచి మెరిసేలా తెల్లగా చేస్తుంది




ఎలాగో చూడండి : పెప్సొడెంట్‌లో మాత్రమే అద్భుతమైన నురుగును యిచ్చే శాస్త్రపద్ధతిలో తయారైన ఇరియమ్ ప్లస్ చేర్చబడినది. ఈ అద్భుతమైన నురుగు సమృద్ధిగా కలిగి మీ నోటిలో అన్ని మూలలకు చేరి పళ్లను శుభ్రముగా, చల్లగా, పెప్పర్‌మింట్ రుచితో ఉంచుతుంది. అంతేకాదు, మీ పళ్లను మెరిసేలా తెల్లగా చేయుటకు ఇరియమ్ ప్లస్‌కు తెల్లదనమునిచ్చే ప్రత్యేకమైన శక్తికూడ ఉంది.




హిందూస్తాన్ లీవర్
లిమిటెడ్ వారి
ఒక విశిష్టమైన తయారు

[illegible]

# శ్రావణి




"శ్రావణి లేదు ఏంలేదు. నాన్నగారి హయాములో జరిగేది అంటే అది వేరు. ఇప్పుడు మాత్రం అలా జరగదు. జరగడానికి వీలులేదు" అని శేఖరం ఖరాకండీగా పురోహితుడితో చెప్పాడనే సంగతి తెలిసి, 'నిజంగానా?' అంటూ నివ్వెరపోయింది వైదేహి.

ఏమిటి? శ్రావణి జరిపించడం మానేస్తానని శేఖర్ అన్నాడా? నిజంగానే! ఏటేటా వేదవిజ్ఞానవేత్తలైన ఉద్దండ పండితుల్ని, ఘనాంతర స్వాధ్యాయవేత్తల్ని రప్పించి ఘనంగా వారిని సన్మానిస్తూ దశదిశలా మారుమ్రోగేటట్లు నలభై ఏళ్లపాటు వాళ్ల నాన్నగారు అవిచ్ఛిన్నంగా జరిపిస్తూ వచ్చిన శ్రావణిని తను మానేస్తాడా? ఇంక జరిపించడూ.

వైదేహికి హృదయం అంతా బాధా, ఆందోళనా ఆవేశాలతో చెయిపెట్టి కలచివేసినట్లయిపోయింది. ఎవరో పదిమంది తన చుట్టూ చేరి 'అయ్యో పెద్దయ్యగారి దర్జా ఆ జమీందారీ పద్ధతి అన్నీ పోయాయటగా, పెత్తనం పెద్దబ్బాయిగారి చేతికొచ్చాక—పాపం!' అంటూ తమ కుటుంబాన్ని అవహేళన చేస్తున్నట్లూహించుకొని బాధపడసాగింది. ఆయన పోయిన దుఃఖంతో అసలే సగం చచ్చి బతుకుతూన్న తనకి ఈ అవమానం ఒకటా? ఇందుకా దేవుడు తనని కూడా ఆయనతో తీసుకుపోకుండా ఇక్కడ అట్టే పెట్టింది. ఆయన పోయి ఇంకా నాలుగు నెలలైనా తిరక్కుండా ఈ ఇంటి పద్ధతులూ అలవాట్లూ ఎలా మారిపోతున్నాయి భగవంతుడా అంటూ మవునంగా తనలో తనే ఏడ్చింది. ఒక్క క్షణం మనస్సంతా వికలం అయిపోయి మెదడేం పనిచేయక శూన్యంగా చూస్తూ ఉండిపోయింది.

ఏమిటి వీడు రోజురోజుకీ ఇలా అయిపోతున్నాడు? కుటుంబంలో ఎప్పుడూ లేని పద్ధతుల్ని ప్రవేశపెడుతున్నాడు? మనకేం లేదా పోదా! ఊళ్లో అందరూ వాహ్వా అనే లాంటి మూడు అంతస్తుల భవంతీ, గుమ్మం దిగితే చాలు అడుగు కింద పెట్టక్కర్లే

కుండా ఎల్లప్పుడూ అవారుగా ఉండే అందమైన గుర్రపుషార్ట్లూ, ఇంటినిండా నౌకర్లూ చాకర్లూ ఇంటికి రోజూ వచ్చే పోయే అతిధులూ అభ్యాగతులూ—వీటి అన్నిటితో నిక్షేపంలా పదిమందిలోనూ దర్జాగా ఉండవలసింది అన్నీ పోయి, ప్రతీ దాంట్లోనూ కూడికచేస్తూ బ్రతకడం—ఏం ఖర్మం వచ్చిందని ?

ఇలా అయితే ఆయన హయాములో కుటుంబానికి వచ్చిన హోదా, గౌరవం ఒకటి రెండేళ్ళలో హారతి కర్పూరంలా హరించిపోవూ?—పూర్వాపరాల్నీ, తను చేసే పనులవల్ల వచ్చే మంచి చెడ్డల్నీ ఏమైనా ఆలోచిస్తున్నాడా ? లేకపోతే ఇన్నేళ్ళ నుంచి ఇంట్లో జరిపిస్తూ వచ్చిన శ్రావణి మానెయ్యాలనే బుద్ధేమిటి ? ఎన్నివందలు ఖర్చుపెడితే మాత్రం అలాంటి మహా పండితుల ఆశీర్వచనాలు కుటుంబానికి లభించవద్దూ ?

ఏవిటో! కుర్రతనం—కుర్రతనమా అని! శేఖర్ ప్రవర్తన గురించి మనస్సులో ఎంత సరిపెట్టుకుందాం అన్నా సరిపెట్టుకోలేక పోతోంది వైదేహి. ఏవో ఆలోచనలు—మరేవో భయాలు—ఒకదాన్ని తరుము కుంటూ మరి ఒకటి ఆమె హృదయంలో సుళ్ళు తిరుగుతున్నాయి.

ఆమె ఆలోచనలన్నీ శేఖర్ గురించే!

ఏమైనా చూస్తోంది కదూ, పెత్తనం చేతి కొచ్చినప్పటినుంచీ పెద్దాడి పద తేం బాగుండడంలేదు. రోజురోజుకీ వాడు చేసే పనులకి అర్ధంలేకుండా పోతోంది.

మొన్నటికి మొన్న అంతే !

పాపం ముప్పై ఏళ్ళనుంచీ ఈ ఇంటి నాశ్రయించుకొని బతుకుతూ యిక్కడే తన ముప్పు కూడా గడిచిపోతుందని నమ్మకంతో పడిఉన్న ఆ వీరయ్యని – రేపు ఒకటో తారీఖు నుంచి పనిలోకి రానక్కరలేదని అంటాడూ ? ఆ ముసిలాడు "నేనేం తప్పు చేశాను మొర్రో" అంటూ తల బాదు కుంటే వాడికి సమాధానం ఏం చెప్పక పోవడం సరికదా 'అసలు గుర్రాన్నీ బండినీ అమ్మేస్తున్నాం' అంటూ కుంటిసాకు ఒకటూ ?

"అమ్మగారూ పెద్దబ్బాయిగారు ఇలా అంటున్నారు. నా కేవిటి దారి?" అంటూ స్తంభానికి తల కొట్టుకొని వాడు ఒకటే ఏడుపు—తనకి వాణ్ణి చూస్తే జాలేసింది. పాపం ముసిలాడు ఏదో పొరబాటు చేస్తే నాలుగు చివాట్లేసి గదమాయించాలి గాని ఏకంగా పనిలోంచే మానిపించేస్తాననీ, గుర్రపు షార్టునే అమ్మేస్తాననీ బెదిరించడమా ?

అది ఉత్తి బెదిరించడం ఏం కాదనీ, నిజంగా అమ్మేస్తే అమ్మెయ్యవచ్చుననీ, ఎవరి తోనో శేఖర్‌బాబు గుర్రపు షార్టు వెల గురించి మాట్లాడుతుండగా ఆ క్రితం రోజున తాను విన్నాననీ పనిమనిషి ఆదెమ్మ సాక్ష్యం చెప్పడంతో వైదేహికి నిజంగానే మతి పోయింది. వెంటనే శేఖర్‌మీద పట్టు లేనంత కోపం వచ్చింది. కానయితే ఆ కోపాన్ని, చెప్పిన ఆదెమ్మ మీదికి మళ్ళిస్తూ "విన్నావ రడిగారు? అనవసరం విషయాల్లో జోక్యం చేసుకోకు. పో. పోయి నీ పని చూసుకో" అంటూ కసురుకుంది.

అయితే—ఆదెమ్మని అంత చప్పుని పంపె గలిగింది కాని, ఆ ఆదెమ్మ చెప్పిన సంగతిని మాత్రం తన హృదయంలోంచి అంత చప్పుని పంపెయ్యలేకపోయింది.

ఈ ఇంటి హోదాకీ, ఈ ఇంట్లోవాళ్ళ అంతస్తుకీ ఆధిక్యానికీ ముప్పై నలభై ఏళ్ళనుంచి చిహ్నంగా ఉంటూఉన్న గుర్రపు షార్టుని తనీవేళ అమ్మేస్తాడా ? రోజూ ఆయన కోర్టుకి వెళ్ళడానికీ, ఎప్పుడేనా తను దేవాలయానికి సినిమాకి వెళ్ళడానికి అది ఎంత ఎలా ఉపయోగపడిందీ పూర్వం ? ఇప్పుడు మాత్రం! రేఖ కాని, చిన్నాడు కాని వచ్చారంటే గుర్రపు షార్టుమీద తప్పిస్తే మరోలాగ బైటికి ఎక్కడికేనా వెళ్తారా ? ఇలా కుటుంబానికి ఎంతో ఉపయోగంగా ఉన్నదాన్ని అమ్మెయ్యాలని ఎల్లా తోచిందో! అయినా గుర్రాల్నీ, బళ్ళనీ అమ్ముకోవడం ఏమిటి ? ఏ స్థితికి వచ్చినవాళ్ళు చెయ్యాలి అలాంటి పనులు ?

"సరేలే—నేను కనుక్కుంటాను. నువ్వు వెళ్ళు" అంటూ బండి వీరయ్యని పంపించేసి, తను ఈ సంగతే ఆలోచించసాగింది.

హా! ఇవాళ ఇంట్లో ఉన్న బండినీ గుర్రాన్నీ బేరం పెట్టాడు. రేపు ఇంటినే బేరం పెడతాడు. ఇలా మారిపోయాడేవిటి వీడు ? పూర్వం ఎలా ఉండేవాడు ! ప్రతీదీ తన సలహా లేకుండా, తనతో సంప్రదించకుండా చేసేవాడా ? మొన్న మొన్నటిదాకా "ఈ పేంటుమీద ఏ షర్టు వేసుకోమంటావు అమ్మా?" అంటూ తన వెనక వెనకే తిరిగేవాడు కాదూ ! ఆయన పోగానే వీడికీ ప్రాజ్ఞతా, స్వతంత్రశక్తీ, తనకి ఎలా తోస్తే అలా చెయ్యడం, ఎలా వచ్చాయో ఇవన్నీ—పెత్తనం చేతికొచ్చిన దగ్గర్నుంచీ ఈ స్వతంత్రం మరీ పెచ్చు పెరిగిపోయి, 'గుర్రపు షార్టులు అమ్మేస్తాను, శ్రావణి మానేస్తాను' దాకా వచ్చింది. ఇవి రెండే కాదు, ఈ మధ్య కాలంలో ఎన్నో సందర్భాల్లో ఇలాగే ఉంది వాడి ప్రవర్తన.

ఓమాటు— అందర్నీ చూద్దాం అని వచ్చి తిరిగి అత్తారింటికి వెళుతూన్న రేఖకి కళ్ళ నీళ్ళు తెప్పించాడు తన ప్రవర్తనతో—వాడు పెట్టిన నూలుచీర చూసి అది ఇంత మొహం చేసుకొని తన దగ్గిరికి వచ్చి "నాన్నగారు లేని లోటు ఎలా కనిపిస్తోందో చూడమ్మా. ఆయన ఎప్పుడేనా నా కిలాంటి నూలు గుడ్డలు కొన్నారా ?—అయినా డబ్బు యిబ్బందిలో తనుంటే నా కిప్పుడీ చీర పెట్టడం ఎందుకు. మా అత్తారి దగ్గర నన్ను అవమానించడం కాకపోతే! ఇంతకీ పెట్టెలో బోలెడు పట్టుచీరలు మురిగుతున్నాయి. నా కిప్పుడీ చీర వద్దు" అంటూ ఏక ఇది అయింది.

తనకి మనస్సు చివుక్కుమంది. ఆడ పిల్లకి పెట్టే చీరలోనా మొహం చూసు కోడం ? ప్చ్— ఏవిటో ! రోజురోజుకీ శేఖరానికి జ్ఞానం నశిస్తోంది. ఆయన పోయినప్పటినుంచీ మారిపోయిన తన ఈ రూపంతో వాడి ఎదుట పడలేక జంకి, ఈ మూల గదిలో పడిఉండి వాడికి కని పించలేక తప్పించుకొని కాలక్షేపం చేస్తోంది కనక కాని, లేకపోతే వాణ్ణి పిలిచి ఈ

పొట్టికి నాలుగు చివాట్లు వేసి ఉండును అలా చేసినందుకు.

"పచ్చగా పుట్టింటి నుంచి వెళుతూన్నదానివి. పెట్టిన చీరని వద్దనకూడ దమ్మా. అది నచ్చకపోతే పెట్లో ఉంచేయకో. వేరే ఇంకోటి తెప్పిస్తాను" అంటూ గుమాస్తాని పంపి బట్టల కొట్లోంచి ఓ పట్టుచీర అదువు తెప్పించి, పెట్టి ఆ వ్యవహారాన్ని అప్పటికి అలా సర్దుబాటు చేసింది తను.

అంతటితో అయిందా ? వోమాటు చిన్నాడిపట్ల కూడా ఇలాగే ప్రవర్తించాట్ట. వాడు మరీ మరీ చెప్పుకుని బాధపడ్డాడు. ప్రత్యేకంగా వాడిని దిగబెట్టడం కోసమని స్టేషనుకి వెళ్ళినట్లు వెళ్ళి సెకండ్ క్లాస్ టిక్కెట్ ఒకటి కొని యిచ్చాట్ట. కుర్రనాగమ్మ—వాటికి ఎప్పుడూ సెకండు క్లాసులో వెళ్ళడం అలవాటు లేదేమో— "అన్నయ్యా ఇది ఫస్టు క్లాసు టికెట్టు కాదు" అంటూ వాడింకా చెప్పబోతుంటే 'అవును' అంటూ గట్టిగా గద్దించి సెకండు క్లాసులోకి ఎక్కించేసి ముభావంగా పంపించేశాట్ట. "నువ్వు ఇచ్చిన వందా సరిపోలేదు, ఇంకో వంద పంపించ"మని వాడు రాస్తే, సరిపోవడం అంటూ ఎక్కడికి? సరిపెట్టుకోవాలి కాని అంటూ నాలుగు పేజీల చివాట్ల ఉత్తరం ఒకాటి దాపి ఏభై రూపాయలు పంపి వూరుకున్నాట్ట.

ఇలా ఒకటా రెండా ? చుట్టాలకి బట్టలు పెట్టడం దగ్గిర్నుంచి ఇంట్లో పనివాళ్ళని తగ్గించడం దాకా ఎన్నిట్లోనో వాడి బుద్ధి కనపరుచుకుంటునాడు.

పోనీ ఇవన్నీ ఇంట్లో సంగతులు. తను ఏం చేసినా ఎలా చేసినా ఎవరికీతెలియవు. కాని మరి ఇదేవిటి ?' శ్రావణి మానేస్తే నలుగురూ ముక్కుమీద వేలేసుకోరూ ! పదిమందిలోనూ కుటుంబానికి ఎంత అప్రతిష్ఠ. అబ్బే—ఇంక వూరుకొని లాభంలేదు. రోజురోజుకీ పట్టు పగ్గాలు లేకుండా పోతోంది. ఇంకా పెచ్చు పెరిగి వ్యవహారం చెయ్యిదాటి పోకముందే

# శ్రావణి

పిలిచి నాలుగు చివాట్లు పెట్టాలి. అలోచిస్తే లాభంలేదు. పిలిపించాలి. వెంటనే పిలిపించాలి.

ఎప్పుడూ లేంది అమ్మ ఎందుకు కబురు చేసిందో, నాలుగు నెలల నుంచీ రాని ముఖ్యమైన విషయం ఇవాళ ఏం వచ్చిందో అర్థంకాక ఆశ్చర్యపోతూ తడబడుతూన్న కాళ్ళతో వచ్చి గది అవతల గడప దగ్గిరే ఆగిపోయాడు శేఖరం. అడుగుల చప్పుడు విని కొడుకు వచ్చాడని గ్రహించి వో రెక్క జారేసి తలుపు వెనక్కి జరిగి కూర్చుంది వైదేహి.

అమ్మతో ఎలా మాట్లాడాలో, ఏమని పలకరించాలో నిర్ణయించుకోలేక, పూర్వం బొట్టూ కాటుకతో కలకల్లాడే అమ్మ ముఖం ఇప్పు డెలా ఉంటుందో వూహించుకోలేక బాధతోనూ బరువుతోనూ సతమతమవుతూ గది ఇవతల శేఖర్—కొండంత బెంగనీ, ఆపుకోలేని దుఃఖాన్నీ అతి ప్రయత్నంమీద అణుచుకుంటూ, వచ్చిన పెద్ద కొడుక్కి, మారిపోయిన తన ముఖాన్ని చూపించలేక విచారిస్తూ తలుపు వెనకాల వైదేహి. కొడుకు వచ్చి అక్కడ నిలబడ్డాడని వైదేహికీ, అమ్మ తలుపు వెనకాలే కూర్చుందని శేఖర్‌కీ తెలుసు.

కాని ఎవరు పలకరించడం ? ఎలాగ ప్రారంభించడం ?

చివరకి వైదేహే చొరవచేసి, బాధతో వణుకుతూన్న కంఠాన్ని అదుపులో పెట్టు పెట్టుకుంటూ 'బాబూ!' అంది. ఇన్నాళ్ళకి మళ్ళీ మొదటిసారిగా అమ్మ కంఠం వినపడడంతో, శేఖర్‌కి కళ్ళు నీళ్ళతో నిండి కంఠం గద్గదికం అయింది. బొంగురుపోయిన గొంతు సవరించుకొని "వూ!" అన్నాడు జవాబుగా.

తిరిగి నిశ్శబ్దం.

పిలిపించడం అయితే పిలిపించింది కాని తను చెప్పదలచుకొన్న సంగతిని ఎలాగ ప్రారంభించడం ? ఏ రకంగా చెప్పడం ? ఏమీ నిర్ణయించుకోలేక వైదేహి ఏక తటపటాయిస్తోంది.

చివరకి శేఖరమే సంభాషణ ప్రారంభించాడు "ఎందుకమ్మా రమ్మన్నావుట !" అంటూ. దాంతో వైదేహికి కొంచెం వెసులుబాటు అయింది. "అవును నాయనా. నీతో వో ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అంది.

అమ్మ తనతో అంత ప్రత్యేకంగా మాట్లాడవలసిన ముఖ్య విషయం ఏవిటి చెప్మా ! శేఖర్ ఆశ్చర్యపోయాడు.

"చెప్పమ్మా—ఏవిటది ?"

కంఠంలో ఉన్న ఉద్రేకం ఏ కనిపించనియ్యకుండా, యదాలాపంగా అన్నట్లు అంది "మనది నోటికి చేతికి వెలితిలేని సంసారమే కదూ !" అని.

ఎన్నడూ వూహించనిది అమ్మ నోటి వెంట అలాంటి ప్రశ్న రావడంతో వెంటనే గతుక్కుమని మళ్ళీ వెంటనే సద్దుకుంటూ "అదేవిటమ్మా—అలా అడుగుతున్నావేం?" అన్నాడు శేఖర్.

"అహ ! 'మూడంతస్తుల ఈ మేడ పల్లెటూళ్ళో ఉన్న ఆ పొలాలూ, మాకేవండీ జమీందార్లు' అంటూ అందరూ అంటున్న విధంగా మనది నిజంగా సంపన్న కుటుంబమే కదా ! అని."

శేఖర్ ఆ మాటలు విని అదిరిపడ్డాడు. మొదట్లో తెల్లబోయి ఆ తర్వాత అంతకంటే ఎక్కువగా కంగారు పడ్డాడు. ఇలా అడుగుతోం దేవిటి ? సంసారం తాలూకు యదార్థమైన పరిస్థితులు అన్నీ అమ్మకి తెలిసిపోలేదు కదా ! లక్ష రూపాయలకి మేడ తాకట్టులో ఉందని పల్లెటూళ్ళో ఉన్న పొలాలకీ వాటిమీద ఉన్న అప్పుకి సరిపోతుందనీ, బేంక్‌లో తమ పేర ఏడెనిమిది వేల కంటే ఎక్కువ బేలన్స్ లేదనీ, పరిస్థితుల్ని రెండో కంటి వాడు పసికట్టకుండా అతి గుంభనగా సంసారాన్ని నడుపుతూ, ఇన్నాళ్ళూ నాన్నగారు డాబు గానూ దర్జాగానూ రోజుల్ని గెంటుకుంటూ వస్తున్నారు కనక 'వారి బాకీ ఎక్కడికి పోతుం'దని వూరుకున్నారు కాని లేకపోతే ఈపాటికి అప్పులవాళ్ళందరూ ఇంటిమీదకి దాడి

# మీ జుత్తును ఆరోగ్యంగా నిగనిగ లాడేలాగు వుంచుతుంది

# బ్రిల్‌క్రీమ్

సర్వోత్తమ హేర్-డ్రెస్సింగ్






కేవలం బ్రిల్‌క్రీమ్ మాత్రమే

- చక్కగా జుత్తు దువ్వుకొనడానికి సాయపడుతుంది. జుత్తు జిడ్డు కాదు. చెదరి పోదు.
- చాలా పొదుపు అయినది. ఒక్కసారి రాస్తే చాలు రోజంతా జుత్తు రేగదు.
- దీనిలో చేర్చిన అద్వితీయమైన మిశ్రమము మాడును పోషించి, జుత్తును బాగా పెంచుతుంది.
- మీ జుత్తు యొక్క సహజ రంగును బయలు పరచును.

**మీరు కూడా బ్రిల్‌క్రీమ్ ఉపయోగించడం మొదలు పెట్టండి**

ప్రపంచమంతటా లక్షలాది మంది సొగసుకారులు ఉపయోగించేది.

BIP111(P)1/66

చేసి ఉండేవారని—ఇవన్నీ అమ్మకి తెలిసి పోయాయా !

శేఖర్ కి ముచ్చెమటలూ పోశాయి.

నాన్నగారు పోయిన వారం పది రోజులకి ఇనప్పెట్టెలో ఉన్న కాగితాలూ దస్తావేజులూ, డైరీలూ చూస్తుండగా మొదటిసారిగా సంసారం యొక్క ఆర్థిక పరిస్థితులు అర్థమయి తనకిలాగే ముచ్చెమటలూ పోశాయి షాక్ తిన్నట్లయి, మెదడు పనిచెయ్యడం మానేసి కొంచెం సేపు కొయ్యబారి అలాగే ఉండిపోయాడు.

ఇప్పుడు అమ్మ కూడా అంత బాధ పడిందా ?

నిజమా! నిజంగా కుటుంబానికి ఇంత అప్పు ఉందా? అయితే అందరూ అనుకున్నట్లు మేం ధనవంతులం కాదా ? ఇన్నాళ్ళూ ఆయన గంభీరంగా నడుపుకుంటూ వచ్చిన జమీందారీ జీవితమంతా అబద్ధమే ! ఇందులో నిజంలేదూ ?— ఏ కాస్త లేదూ ?—

ఇలా ఏం బాధ పడుతోందో ఏమో ! శేఖరానికి గుండెల్లో జివ్వుమన్నట్లయి నరనరాల్లోనూ ఏదో చెప్పలేని నిరసం ప్రవేశించింది.

ఆరోజున తనూ, ఇవాళ అమ్మా ఇంతగా కళవళపడి కంగారు పడడానికి కారణం ఇన్నాళ్ళూ సంసార పరిస్థితులు ఇలా ఉన్నాయనే సంగతి సూచాయగా కూడా తెలియకపోవడమే ! తెలియలేదంటే, నాన్నగారు తెలియనియ్యలేదన్నమాట ! ప్రాజ్ఞుడైన తనకి కాని, పెద్దదైన అమ్మకి కాని 'మన పరిస్థితి ఇది' అని ఆయన ఒక్క రోజు ఏమయినా చెప్పిఉంటే ఇలా ఒక్కమాటుగా కంగారుపడ నక్కర్లేకపోను. అసలు ఎందుకు చెప్పలేదో !

"ఇంట్లో ఉన్న జనం అంతా ఇష్టం వచ్చినట్లు డబ్బు ఖర్చు పెడుతూంటే ఇన్నాళ్ళనించీ ఎందుకు చెప్పకుండా వూరుకున్నారు ?"—ఈ ప్రశ్న మొదటిసారిగా తను జీవితంయొక్క భయంకర రూపం ఎదురుగుండా సాక్షాత్కరించి ఈ బరువు బాధ్యతల నుండి దూరంగా ఎక్కడికేనా

# శ్రావణి

పారిపోదామా అనిపించిన ఆ క్షణంలో వేసుకున్నాడు. ఆ తర్వాత అదే ప్రశ్నని కొన్ని వందల సార్లు వేసుకున్నాడు, తిరిగి తిరిగి—కాని సంతృప్తికరమైన జవాబు రాలేదు. చివరికి తనే ఒక రకంగా సమాధానం చెప్పుకొని తృప్తిపడ్డాడు.

"ఈ ఆర్థిక దుస్థితినంతా వాళ్ళకి చెప్పి వాళ్ళ మనస్సుల్ని కూడా ఎందుకు కలతపెట్టడం ?—జమీందారీ కుటుంబం తమది అంటూ హాయిగా బతుకుతున్న వాళ్ళతో ఈ సంగతి చెప్పి వాళ్ళ ఆనందానికి గొడ్డలిపెట్టు వేయడం ఏమంత విజ్ఞత? వాళ్ళనేనా ఆనందంగా ఉండనీ— ఈ బాధలేవో మనమే సర్దుకుంటూ మూసిన గుప్పిడిలాగ ఈ రథాన్ని లాగుదాం. అది కూడా సాధ్యం కానప్పుడు అప్పుడే చెప్పొచ్చు."

నాన్నగారు బహుశా ఈ రకంగాఆలోచించి ఉంటారు. అందుకే ఎవ్వరికీ— చివరకి తనకు కూడా పరిస్థితులు తెలియనివ్వలేదు. ఆయన అలా చేశారు. సరే— ఇప్పుడు నే నెలా చెయ్యాలి? అమ్మకీ వాళ్ళకీ అసలు విషయం చెప్పడమా, లేక నిప్పులాంటి ఈ నిజాన్ని తనలో ఇముడ్చుకొని వూరుకోవడమా ? చెబితే తను పడినంత క్షోభా వాళ్ళూ పడతారు. చెప్పకపోతే ఈఖర్చులు ఇలాగే సాగిస్తారు. ఏమిటి చెయ్యడం ? ఎలాగ దీన్ని పరిష్కరించడము ? చాలారోజులపాటు ఇలా మథనపడి మథనపడి చివరికి నాన్నగారిలాగ పొగ అంతా తనలోనే ఇముడ్చుకొని కాంతీ, వెలుతురూ మాత్రమే అమ్మకీ వాళ్ళకీ పంచాలి అని నిశ్చయించుకున్నాడు.

అలా వో నిశ్చయానికి వచ్చి, దాని ప్రకారం యదార్థ పరిస్థితులు ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడుతూ, నెమ్మది నెమ్మదిగా అనవసరపు ఖర్చుల్ని మాత్రం తగ్గించుకుంటూ వస్తూంటే, అన్ని విషయాలూ అమ్మ కివాళ తెలిసిపోయాయంటే హడలిపోడు మరీ !

ఏమిటో—తన భయం కాని అమ్మ కెలా తెలుస్తుంది ? తనకి తప్ప ఎవరికీ తెలియదు, తను ఎవరికీ చెప్పలేదు. ఇంకెలా తెలుస్తుంది. అంతే. అతను వూరికే అనవసరంగా భయపడుతున్నాడు. ఇలా అనుకుని, ఎందుకేనా మంచిదని లేని గాంభీర్యాన్ని మొహంలోకి తెచ్చుకుంటూ "అయినా నీకీ అనుమానం ఎందుకు వచ్చిందమ్మా !" అన్నాడు కొంచెం చిరునవ్వు, కూడా ఆ మాటకి అతికించి.

వైదేహి కొంచెంసేపు వూరుకొని "దేనికీ లోటులేని కుటుంబం మనది. అవును కదా ? అటువంటప్పుడు లేని వాళ్ళలాగ ప్రవర్తించడం దేనికి మనం ?"

ఆ మాటలతో శేఖర్ కి పెద్ద బరువు దింపినట్లయింది. 'హమ్మయ్య' అని దీర్ఘంగా శ్వాస వదిలి నేను భయపడినట్లు అమ్మకేం తెలిసిపోలేదు. అంటే ఇంకా పాత దృష్టిలోనే ఉందన్నమాట! అయితే ఫరవాలేదు.

కాని ఇలా మాట్లాడుతోంది ఏమిటి? నేను చేసిన పని ఏదైనా నచ్చలేదా ? తనకి కష్టం కలిగించే పని ఏదైనా చేశానా — అంటూ శేఖరం తనలో తాను వితర్కించుకుంటూ ఉండగా వైదేహి తలుపు వెనక్కి ఇంకొంచెం వెనక్కి జరిగి "అవును గానీ—నువ్వు గుర్రపు షార్టు ఆమ్మేస్తున్నావా ?" అంది.

శేఖర్, అమ్మకెలా తెలిసిందా అని మొదట తెల్లబోయి, వెంటనే వీరయ్య చెప్పి ఉంటాడని గ్రహించి "అ..వు..ను" అన్నాడు నెమ్మదిగా. "ఏం!" అంది వైదేహి.

ఏమని చెప్తాడు శేఖర్! "ఏ వారానికో పదిరోజులకోగాని ఆ గుర్రపుషార్టుని ఉపయోగించడంలేదు ఇంట్లో ఎవరూ. ఇందుకోసం అని గుర్రం మేతకిందా వీరయ్య జీతం కిందా నెలనెలా నూరు నూటపాతిక రూపాయలు పెట్టుబడి పెట్టడం కంటే ఏనాలుగైదు రూపాయలో ఖర్చు పెట్టి రిక్షా మీద పోలేదూ" ఈ మాటనే అమ్మ దగ్గిర అంటే, "ఊం, ఖర్చయితే!" అంటుంది. దానికి తను సమాధానం ఏం చెప్తాడు! కుటుంబ పరిస్థితులు ఇవిగో

ఇలా ఇలా ఉన్నాయి అని చెప్పాలి. అంతే కదా!.. అలా చెప్పడరి అంటూ వస్తే తను ఇన్నాళ్ళూ గుట్టుగా ఎందుకు ఉంచినట్లు? అందుకే ఆమె అడిగిన దానికి సమాధానమేమీ చెప్పకుండా మౌనంగా ఊరుకున్నాడు.

"అదిసరే దానికేంగాని. ఇటు చూడు. 'చిన్నాడూ రేఖా నీకంటే చిన్నవాళ్ళు. వాళ్ల మనస్సులలో నాన్నగారు లేకపోయారే అనే బెంగా, ఆయన ఉంటే ఇలా జరిగేదా అన్నే అసంతృప్తి తలఎత్తకుండా చూసే బాధ్యత నీ మీద ఉంది. ఆ బాధ్యతని నువ్వు గుర్తించకపోతే.."అంటూ మాట మధ్యలోనే ఆగిపోయింది వైదేహి.

అమ్మ మాటలు విని పిడుగు పడ్డట్లు ఉలిక్కిపడ్డాడు శేఖర్. ఆమె అనేదేవిటి! తమ్ముణ్ణీ చెల్లెల్నీ తను సరిగ్గా చూడ్డం లేదనే కదూ ఆ మాటలో అర్థం? ఆ అపనింద పై వాళ్లెవరేనా వేస్తే ఆదుకోవలసింది తనే ఆ మాట అంటుందా? అమ్మ నోటి వెంటే ఆమాట వస్తే తనింక ఎవరితో చెప్పుకుంటాడు? బాధవల్ల కళ్లలో నీళ్లు తిరిగాయి. డగ్గుత్తికతో "అదేవిటమ్మా! తమ్ముడినీ, చెల్లాయినీ నేను సరిగ్గా చూడ్డంలేదూ?" అన్నాడు.

"నన్ను అడుగుతావేం? నీ మనస్సుకి నీకు తెలియదూ?" కంఠంలో కొంచెం నిష్ఠూరాన్నీ, మరికొంచెం వెటకారాన్నీ రంగరించి అంది.

శేఖర్‌కి ఈ లోకం అంతా ఒక్కమారు చీకటయినట్లు అనిపించింది. తల, ఒళ్లూ, ఆ ప్రదేశమూ అంతా ఒక్కమారు గిర్రున తిరిగినట్లయి, చీకట్లు కమ్ముతున్న కళ్ళు గట్టిగా మూసుకున్నాడు. కన్నతల్లే కొడుకు నిజాయితీని శంకిస్తే ఇంక అర్చేదెవరు? మౌనంగా ఏడ్చాడు శేఖర్.

కొడుకు ఏమీ మాట్లాడకపోవడం చూసి "ప్రతీదీ నేను ఇలా ఆరాతియ్యడం నీ మనస్సుకి కష్టంగా ఉంది కదూ "అంది.

"అమ్మా!" అన్నాడు బాధగా శేఖర్.


కొడుకు గొంతుకలోని వేదనని గమనించి వైదేహి గతుక్కుమంది. కొంచెం సేపటికి సర్దుకుని "సరే వీటన్నిటి సంగతి ఏంలే! ఇవి ఇంట్లో విషయాలు ఎలా సర్దుకుపోయినా పోతాయి. కాని శ్రావణి జరిపించడం మాత్రం మానేస్తే...." అంటూ మాట మధ్యలో ఆగిపోయింది.

ఎంతో ప్రయత్నం మీద గొంతుక సవరించుకుంటూ "అన్నీ ఆలోచించిన మీదటే మానెయ్యాలని నిశ్చయానికి వచ్చానమ్మా" అన్నాడు.

కొడుకు సమాధానం విని వైదేహి కోపంతో వణికిపోయింది "ఆలోచించావా? ఏవిటి నువ్వు ఆలోచించింది? పోయిన మీ నాన్నగారి గౌరవాన్నా? ఇంట్లో జరుగుతూన్న ఈ మార్పులన్నీ చూస్తూ ఇంకా చావలేక బతికున్న మీ అమ్మ ఆవేదననా? నీ కొత్తపద్ధతుల వల్ల కుటుంబానికి లభించబోతూన్న అప్రతిష్టనా? దేనిని నువ్వు ఆలోచించింది?" అంటూ గబగబా అనేసి ఆతర్వాత వెక్కివెక్కి ఏడుస్తూ కూర్చుంది. శేఖర్ 'అమ్మా!' అని ఒక్క అరుపు అరిచి ఒక్క అంగలో గడప దాటి లోపలికి వెళ్లాడు.

మోకాళ్ల మీద తలపెట్టుకొని ఏడుస్తోంది. అమ్మ మనస్సు ఎంత బాధపెట్టాడు తను? పోనీ అమ్మకి పరిస్థితి అంతా చెప్పేస్తే? తమకి ఉన్న ఆస్తి ఎంతో, అప్పు ఎంతో, ఎందువల్ల ఏడెనిమిది వందలు ఖర్చు అయ్యే శ్రావణిని తాను మానిపించ దలుచుకున్నాడో, ఖర్చులు కనక తగ్గించకుండా ఇలా యథాప్రకారం సాగిస్తే ముందు ముందు ఏయే ప్రమాదాలు వస్తాయో, ఇవన్నీ వివరంగా అమ్మకి చెప్పేస్తే?

కాని అందువల్ల, తాను ప్రస్తుతం, అమ్మకి ఏ బాధ అయితే తగ్గిద్దామని అనుకుంటున్నాడో అదే పదింతలై ఆమె హృద



యాన్ని కోసెయ్యదూ? ఏమీ చెప్పకుండా వూరుకుంటే ఇప్పుడింకోలాగ అర్థం చేసుకొని బాధపడుతోంది కదా? మరి ఎలాగ ఏవిటి చెయ్యడం?

ఏమైనా అమ్మ దుఃఖాన్ని తను చూడలేడు.

చివరికి ఎలాగైతేనేం దగ్గిరగా వెళ్లి 'అమ్మా!' అని పిలిచాడు బాధగా.

వైదేహి తల ఎత్తకుండానే "వెళ్ళు నాకేం చెప్పక్కర్లేదు. నువ్వు ప్రాజ్ఞుడివి అయ్యావు. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో!" అంది.

"అది కాదమ్మా. నేను చెప్పేది కొంచెం విను" అన్నాడు కంఠంలోని డగ్గుత్తిక కనిపించకుండా ప్రయత్నిస్తూ.

"ఏం విననక్కరలేదు. పోయిన ఆయన అన్నా, బతికున్న నేనన్నా పీసమెత్తయినా గౌరవం లేనివాడివి నీ మాట ఎందుకు వినడం?"

"గౌరవం లేకపోవడం ఏవిటమ్మా?"

"ఆ! ఏం ఉందో. ఈ శ్రావణి మానెయ్యడంలోనే కనిపిస్తోందిగా?"

ఒక్కనిముషం మ్రాన్పడి అలాగే ఉండిపోయి, ఆ తర్వాత ఓ నిశ్చయానికి వస్తూ "సరేనమ్మా. నువ్వే అలా అనుకొనే మాటయితే సరే. శ్రావణి జరిపిస్తాలే. తప్పకుండా జరిపిస్తా" అన్నాడు.

కొడుకు కంఠంలో వినిపించిన దుఃఖావేశానికి తత్తరపడి చటుక్కున తల ఎత్తి చూసింది వైదేహి. అప్పటికే వెనక్కి తిరిగిన శేఖర్ గడప దాటబోతున్నాడు. "అయ్యో! వాడి మనస్సు ఎంత కష్టపెట్టానో" అనినొచ్చుకుంటూ "పెద్దాడా!" అని పిలిచింది రుద్ధకంఠంతో.

అమ్మ పిలుపుకి కన్నీళ్లే సమాధానంగా చొక్కా చేతులతో కళ్ళు తుడుచుకుంటూ వెనక్కి తిరిగి చూడకుండా కదిలి వెళ్లిపోయాడు శేఖర్ "సరే..శ్రావణి జరిపిద్దాం ప్రస్తుతానికి. ఆతర్వాత విషయం తర్వాత చూసుకోవచ్చు" అని మనస్సులో అనుకుంటూ— ●

# వారఫలం

**10-6-1966 శుక్రవారం మొదలు 16-6-1966 గురువారం వరకు.**

**మేషం :** ఈవారం సామాన్యంగా ఉంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభించడంవలన మీ శక్తిసామర్థ్యాలను రుజువు చేసికొనగలరు. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

స్త్రీలకు—కుటుంబవ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధు మిత్రులను కల్సి కొంటారు.

**వృషభం :** ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయి గాని వాటిఫలితాన్ని మీరు ముందు తప్పకుండా పొందగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం వలన కార్య భారం పెరుగుతుంది. కుటుంబవ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చి సర్దు కొంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం యిదివరకటికంటే బాగా ఉంటుంది. విహారాలుకు వస్తువులు పోవచ్చును.

**మిథునం :** వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. వ్యాపారంలో కొంత మంది వ్యక్తులు మీకు లేని ఆశలు కల్పించడానికి ప్రయత్నిస్తారు. ఆర్థికంగా మీస్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా యితరుల మిత్త్యం (?) అవు పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

**కర్కాటకం :** వారంప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడుతాయి, గాని తరువాత అనుకూలత లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన ఆలస్యం జరుగుతుంది. ... ప్రోత్సాహకరంగా ఉంటాయి ... వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**సింహం :** వ్యాపారంలో మీ మంచి తనాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొనడానికి ప్రయత్నించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది. వృత్తిలో మార్పులకోసం ప్రయత్నం చేయడానికి యిదిసమయం కాదు. ఉద్యోగంలో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి. స్వల్పఅనారోగ్యం చేయగల సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—కుటుంబవ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కన్య:** వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. ఉద్యోగంలో మీకు ముందు ఉపయోగించగల వార్తలను వింటారు. వారాంతంలో అనుకోని చికాకులకు గురి కాగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగాఉన్నా, కొంచెం బలహీనత కన్పిస్తుంది. విలాస వస్తువులు కొంటారు.

**తుల :** వృత్తివ్యాపారాల్లో సాటివారితో పోటీ పెరగడం వలన తరచుగా మీకార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. దూరప్రయాణాల్లో ప్రయోజనం కంటే ప్రయాస అధికంగా ఉంటుంది. సాటి వారితో వాదప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించ గలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు రావచ్చును. సంతోషకరమైన వార్తలను వింటారు.

**వృశ్చికం :** క్షణంకూడా తీరుబడి లేకుండా కృషిచేస్తేనే గాని యేవ్యవహారంలోనూ అనుకూలతను సాధించలేరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో యిదివరకు యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఇదివరకు మీవల్ల ఉపకారం పొందిన బంధువులే యిప్పుడు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. కుటుంబవ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు—స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**ధనుస్సు :** వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగల సూచనలు ఉన్నాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. రాజకీయవ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు —కుటుంబవ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి సంబంధించి సంతోషాలు లభిస్తాయి.

**మకరం :** ఇదివరకు యేకారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. వ్యాపారంలో మీ అభివృద్ధి సహించలేని వ్యక్తులు మీమీద దుష్ప్రచారం చేసే ప్రమాదం ఉంది. అధికారులవలన జరుగవలసిన పనులు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. కుటుంబ కార్యక్రమాలకుమార్పులు వస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. శుభకార్యాల విషయంలో మీప్రయత్నాలుప్రోత్సాహకరంగా ఉంటాయి.


**కుంభం :** మీఆలోచనలు మీస్వంత వ్యవహారాల్లోకంటే యితరులకు సలహారూపంలో బాగా ఉపకరిస్తాయి. వృత్తిలో పోటీదారిపోటిని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. కోర్టు వ్యవహారాల్లో శ్రమమీద విజయం లభిస్తుంది. ఆదాయం మామూలుగానే ఉన్నా, అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బుచేతికి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మీనం :** భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. అధికారులవలన జరిగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీప్రాముఖ్యత పెరుగుతుంది. వారం ప్రారంభంలో సాహసముతో కూడినవ్యవహారాల్లో నష్టం వస్తుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు —ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్




ఇంద్రధనుస్సులోని
సప్తవర్ణాలతో, సప్త
స్వరాలలోని సహస్ర
మాధురులతో, సప్త
భాషాప్రాంతాల సుందరులకు
రూపచిత్రణ చేసి కల్పించిన
అపురూప స్వప్నసీమ.....
మీ అభిమాన హిందీతార
నూతన్ స్వచ్ఛనూతన
స్వరంనుండి ప్రవహించిన
మధుమధుర స్వరాలను
తొలిసారిగా తీయందనాల
తెలుగు పలుకులలో
మేళవించి పలికించిన
శ్రుతిమధుర సంగీతం...
రాజేశ్వరరావు స్వరకల్పన..
కనులను వీనులను
హృదయాలను పదకొండు
నిమిషాలు సమ్మోహితం
చేసే రంగు రంగుల
బంగారు కల
ఈ విశిష్ట చిత్రానికి
ఆభరణాలు

రచన ఆత్రేయ
పాటలు పద్యాలు శ్రీశ్రీ
కళ టి.వి.సుబ్బారావు
ఎడిటింగ్ ఎ.సంజీవరావు
మేకప్ కుమార్, చౌదరి
నృత్యం కృష్ణకుమార్
హీరాలాల్
స్టూడియో-శ్రీ సారథి
హైదరాబాద్.

నిజమైన ప్రేమకు
నిర్వచనం ఏమిటి? అసలైన
అనురాగానికి అర్థం ఏమిటి?
కులంతో మతంతో
అందంతో అంతస్తుతో
ప్రమేయం లేనిది ప్రేమ

ప్రేమకు ప్రతి
ప్రేమకు ఆలం
ఈ పరమ సత్యా
గోరింకా' అనే రె
గుడికట్టుగలిగిన
ఒక్క తెలుగు ను
రెండు నిండు గుం
అనుబంధానికి అ
నిర్వచనం 'చిలకా,




ఆత్మా ఆర్ట్స్ సమర్పించు
చిలకా గోరింకా
నిర్మాత దర్శకుడు
ప్రత్యగాత్మ
నవయుగ
మే
మె
కొ
వదాలతో
త్యేకత
రానిదో
ఒల
ందమైన
గోరింకో

సీరియల్




**జరిగిన కథ**

భర్తను కోల్పోయి తల్లి ఇంటికి చేరిన రాధకు తల్లి వరణంతో పదిన సూటిపోటి మాటల తాకిడి ఎక్కువవుతుంది. ఆదరించేవారులేక ఆత్మహత్య చేసికోబోతున్న రాధను ఆ ఊరి డాక్టరు వేణు రక్షిస్తాడు. వేణు రాధల పరిచయం ప్రేమగా పరిణమిస్తుంది. తమ పరిచయం విషయం స్నేహితురాలు పార్వతికిచెపుతూ, తమ వివాహం జరుగుతుందని నమ్మకంలేదని, తన జీవనోపాధికి తనకేదైనా మార్గం చూపించమని కోరుతుంది. పార్వతి సరేనంటుంది ఒక సందర్భంలో క్షణికోద్రేకానికి లోనై నైతికపు హద్దుల నతిక్రమిస్తారు వేణు, రాధ. తను పెళ్ళికై తలిదండ్రుల నొప్పిస్తానని వెళ్ళిన వేణువద్దనుంచి ఉత్తరం రాలేదని రాధ కలవరపడి, నిరాశచెంది, ఉద్యోగాన్వేషణకై పార్వతి వద్దకు వెళ్ళిపోతుంది. పార్వతి సాయంవల్ల ఉద్యోగం లభిస్తుంది రాధకు.

## 12

"సావిత్రి లేకపోతే నాకీమాత్రం ఆధారం అయినా దొరికేది కాదు. పాపం. ఆవిడ కేవలం జాలిచేతే నా కీ ఉద్యోగం ఇచ్చింది తనకు ఇప్పుడవసరం లేకపోయినా." అంది రాధ రిక్షాలో కూర్చున్నాక.

"నిజమే. ఆమె చెల్లెలు చరిత్ర చెపుతూ ఆవిడెంత బాధతో కదిలిపోయిందో చూశావుగా. అయితేమాత్రం, దానికీ, దీనికీ సంబంధం ఏమిటనుకుంటారు కొంతమంది. కాని ఆవిడ హృదయం అతి సున్నితమైనది, మార్దవమైనది కావడంతో ఇతరులకి చేతనయిన సహాయం చెయ్యాలనుకుంటుంది."

"అసలింకొకరయితే 'నువ్వు చెప్పిన దాంట్లో నిజం ఉన్నట్లు ఋజువేమిటి. అదీ, యిదీ' అంటూ నన్నింకా అవమానపరిచేవారు. ఇక్కడ కిది సవ్యంగా జరగడం అదృష్టమే అనుకోవాలి."

నీకేం భయంలేదు. ఇకముందు కూడ అన్నీ సవ్యంగానే జరుగుతాయి" అంటూ ధైర్యం చెప్పింది పార్వతి. ఇద్దరూ రిక్షా దిగి షాపులోకి వెళ్ళారు.

* * *

మరునాడు ఎక్స్‌ప్రెస్‌లో అత్తగారు మామగారు వస్తున్నట్లు వ్రాసిన ఉత్తరం చదువుకుంటూ దీర్ఘాలోచనలో మునిగిపోయింది పార్వతి.

"ఏమిటలా ఉన్నావు? ఇలాంటి పరిస్థితి వస్తుందేమోనని నేను అప్పుడే చెప్పాను. జ్ఞాపకముందా. అయినా అంత భయపడవలసిందేమీ జరగలేదేమోలే. అందరికీ చెప్పినట్లే వీళ్ళకీ అతను ఫారిన్‌లో చదువుకుంటున్నాడని చెప్దాం. నువ్విప్పటినుంచీ అదే ఆలోచిస్తూ కూర్చోకు" అన్నాడు రఘు అనునయంగా, భార్య బెదురు పోగొట్టాలనే ఉద్దేశ్యంతో.

"నేనూ అదే అనుకుంటూన్నా. వాళ్ళున్నప్పుడు రాధ మనింటికి కెలాగూ రాదనుకోండి. అత్తయ్యగారే అక్కడికెళ్ళి తన పుట్టుపూర్వోత్తరాలన్నీ తెలుసుకోడానికి ప్రయత్నించకుండా మనం కొంచెం జాగ్రత్తపడాలి. ఎలాంటి గొడవలురాకుండా రోజులు గడిచిపోతే బాగుండును" అంటూ భోజనాలకి ఏర్పాటు చెయ్యడం మొదలుపెట్టింది.

ఆనాడు అందరి అదృష్టమూ బాగుండి ఎక్స్‌ప్రెస్ సరిఅయిన టయిముకే హైదరాబాదు స్టేషను చేరింది.

తల్లి తండ్రి ఉన్న కంపార్టుమెంటు దగ్గరికివెళ్ళి వాళ్ళని పలకరించి కూలివాడిచేత సామానులు దింపించాడు రఘు.

జానకమ్మగారు రామకృష్ణయ్యగారు కొడుకుని కుశల ప్రశ్నలువేస్తూ కారు దగ్గరికి వచ్చారు.

ఇంట్లో అడుగు పెడుతూనే పనిమనిషి చేతులలోవున్న పాపని అందుకుని ముద్దులతో ముంచేస్తూ వంటింటివేపు నడిచింది జానకమ్మగారు. వాళ్ళు వచ్చిన అలికిడిని పార్వతి కూడ ఇవతలకివచ్చి అత్తగారిని, మామగారిని పలకరించి, వాళ్ళు కాళ్ళు కడుక్కునేందుకు బాత్ రూమ్‌వేపు వెళ్ళగా తను కాఫీ తీసుకు రావడానికి వంట గదిలోకి వెళ్ళిపోయింది.

కాఫీ త్రాగి, నెమ్మదిగా ఈ ఖబురు ఆ ఖబురు చెప్పుకుని వాళ్ళు స్నానాలు చేసివచ్చేలోగా వంటంతా పూర్తిచేసి భోజనాలకి ఏర్పాటు చేసింది పార్వతి. భోజనాలు కానిచ్చి, గత రాత్రంతా నిద్ర లేకపోవడంవల్ల కాస్సేపు ఓ కునుకు తీస్తామంటూ గదిలోకి వెళ్ళిపోయారు జానకమ్మగారూ, రామకృష్ణయ్యగారూను రఘు తన పని చూసుకోడానికి వెళ్ళిపోయాడు.

పార్వతి కూడ భోజనం కానిచ్చి వంట గది సర్దుకుని మేడమీదికి వెళ్ళిపోయింది విశ్రాంతి తీసుకోడానికి. "ఇంక అత్తగారు ఓ నిద్రపోయి లేచి ఇల్లంతా ఎలాగా చక్కబెడతారు. అప్పుడా రెండు గదుల్లోనూ ఎవరుంటున్నారని అడుగుతారు. నేను చెప్పినది నమ్మి మరింక ఎలాంటి గొడవా చెయ్యకుండావుంటే బాగుండును" అని వెయ్యి దేవుళ్ళకి మొక్కుకుంది.

మధ్యాహ్నం మూడు గంటలకే క్రిందకి వచ్చేసి కాఫీ ఫలహారాలు తయారుచెయ్యడంతో మునిగిపోయింది పార్వతి.

అప్పుడే నిద్దర లేచి తీరుబడిగా ఖబుర్లు చెప్పుకుంటున్నారు రామకృష్ణయ్య దంపతులు వీధి వరండాలోకూర్చుని,

వంటింటిదాకా వినిపిస్తున్న ఆ లోకాభి రామాయణం మధ్యలో.

"ఎవరు కావాలమ్మా" అని అత్తగారు అడగడం.

"ఎవరూ అక్కర్లేదండి. నేనూ యీ యింట్లోనే వెనకవేపు ఉంటున్నాను" అని మెల్లిగా రాధ సమాధానం చెప్పడం పార్వతి చెవిని పడింది.

ఒక్కసారి ఆమెకి భయంతో సర్వాంగాలూ కంపించినట్లయింది. "ఇంతసేపూ తను ఎదురు చూచిన భయంకరమైన క్షణం వచ్చేసింది. తనిప్పుడు ధైర్యంగా ఎంతమాత్రం తడబడకుండా అత్తగారు అడిగిన ప్రశ్నల కన్నింటికి సమాధానాలు చెప్పి ఆవిడిని తృప్తిపరచాలి. తను ఒకవేళ తెలియదని తప్పించుకున్నా ఆవిడ వదిలి పెట్టదు. తిన్నగావెళ్ళి రాధనే ఆవిడకి కావలసిన వివరాలన్నీ అడుగుతుంది. అందుచేత అలాంటి అవకాశం ఆవిడికి కలగనివ్వకుండా తనే చాకచక్యంతో విషయం అంతా కప్పిపుచ్చగలగాలి. ఒకేయింట్లో ఉంటున్నందుకు రాధని పలకరించకుండా ఎలాగూ ఉండదు ఆవిడ. ఈ సాయంత్రమే ఎప్పుడో ఒకసారి తీసుకువెళ్ళి రాధని పరిచయం చేయకపోతే అసలు బాగుండదు. ఇంక ఆ తరువాత ఆవిడ అస్తమానూ రాధతో ఖబుర్లేసుకుని కూర్చోకుండా చూసుకోవాలి." అనుకుంటున్న పార్వతికి వీధిలో భర్త మాట వినిపించింది.

"అమ్మయ్య ఆయన వచ్చేశారు. ఆయన ఎదురుగుండావుంటే ఏం చెప్పడానికైనా నాకు ధైర్యంగా ఉంటుంది" అని తనకి తనే ఇంకోసారి ధైర్యం చెప్పుకుని ప్లేట్లలో ఫలహారం పెట్టి వాళ్ళని పిలిచింది పార్వతి.

"ఆ ప్రక్క నెవరికైనా అద్దెకిచ్చారేమిటి? అతనెందులో పని చేస్తున్నాడు" అంది జానకమ్మగారు పకోడీ నోట్లో పెట్టుకుంటూ.

రఘు చటుక్కున తలెత్తి భార్య ముఖంలోకి చూశాడు. ఒక్కక్షణం పార్వతికి ఏం చెప్పాలో తోచక భయంవేసింది. కాని ఏదో ఒకటి చెప్పకపోతే బాగుండదని

"అతను పై చదువులకి ఫారిన్ వెళ్ళాడు. అతను వచ్చినదాకా వూరికే ఉండడం ఎందుకని, ఈ అమ్మాయి ఇక్కడే స్కూలులో టీచరు పని చేస్తోంది. పోనీ ఒక్కతేకదా అని ఆ రెండు గదులు ఇచ్చాం" అంది ఏమీ తొణక్కుండా.

"మనవాళ్ళేనా?" అంది జానకమ్మగారు మంచినీళ్లగ్లాసు క్రిందపెడుతూ.

"అవును."

"ఏవూరేమిటి? పాపం ఒక్కతే ఇక్కడ వుండి ఉద్యోగం చేసుకోడం అంటే కష్టమే. అందులోను వట్టి మనిషిలా కూడలేదు.



సాయంత్రం స్కూలునుంచే కాబోలు వస్తూంటే చూశాను.''

పార్వతి గుండెలు దడదడలాడాయి. బెదురుతూ భర్తకళ్లలోకి చూసింది.

"ఏదో ఒకటి నువ్వే చెప్పేసేయ్'' అన్నట్టు కళ్లతోనే సంజ్ఞ చేశాడతను.

"ఆ కష్టమేమిటిలెండి. వో పదిమంది చిన్న పిల్లలకి పాఠాలు చెప్పడమేగా. పురిటి రోజుల నాటికి శలవ పెట్టి వెళ్లి పోతుంది. ఈ రెండు మూడేళ్లు వట్టినే కూర్చుంటే ఏంతోస్తుంది చెప్పండి. ఏదో కాలక్షేపంగా ఉంటుందని చేరింది''

"నిజమేలే. జీతంరాళ్లు చేదాఏమిటి? ఈ రోజులలో చదువుకున్న ఆడవాళ్లం దరూ ఉద్యోగాల కెగబడుతున్నారు. ఎక్కడో నీలాంటివాళ్లుతప్ప. అయితే మనవాళ్లే అన్నావుకదూ, ఇంటి పేరేమిటి.''

పార్వతికి ఒక్కసారి తన పాదాలక్రింద భూమి క్రుంగిపోతున్నట్లనిపించి, తను ఎంత తప్పిద్దామన్నా సంభాషణ అక్కడికే తీసుకొస్తుంది ఆవిడ. తరువా తెలా జరిగితే అలా జరుగుతుంది. ఇప్పుడేదో ఒకటి చెప్పి తీరాలి అనుకుంటూ తన నోటికి వచ్చిన పేరు చెప్పేసింది.

"అహా. అలాగా. ఏవూరు?'' అంది జానకమ్మగారు ఆసక్తిగా కోడలివంక చూస్తూ.

వూరిపేరు విన్న ఆవిడ మొఖం యింత చేసుకుని, "ఆ వూళ్లో ఎవరి తాలూకమ్మా'' అంది సంబరపడిపోతూ.

పార్వతి చెప్పిన వివరాలు విన్న ఆవిడ మొఖంలో రంగులు క్షణంలో మారి పోయాయి.

"ఏమిటి? ఈ అమ్మాయి మాదుర్గాంబ చిన్న కోడలా?'' అంది ఇంచుమించు గద్దిస్తున్నట్లు.

పార్వతి అయోమయంగా అత్తగారి వంక చూసింది.

ఆవిడ వోసారి నెత్తి కొట్టుకుని, "అయ్యోరాత. దాని మొగుడు ఎక్కడికో వెళ్లడం ఏమిటి? ఇది ఇక్కడ ఉద్యోగం చెయ్యడమేమిటి? ఎంత బాగా నాటకం ఆడింద్రా. మీరు దాని మాటలు నమ్మి

# నిరీక్షణ

బుట్టలో పడిపోయారు'' అంది ఏదో పెద్ద రహస్యాన్ని కనుగొన్నట్లు.

"వాళ్లు మీకు తెలుసా?'' అందిపార్వతి జారిపోతున్న శక్తినంతా కూడదీసుకుని.

"తెలియడమేమిటి? ఆ దుర్గాంబ నా మేనత్త కూతురే. దాని అమ్మమ్మ మా బామ్మ స్వయాన అక్క చెల్లెళ్లు. ఇప్పుడంటే పెద్దవాళ్లం అయిపోయాక రాక పోకలు తగ్గిపోయి బంధుత్వాలు అభిమానాలు అన్నీ పోయాయికాని, చిన్నప్పుడు అదీ నేనూ ఒక్కకంచంలో తిని ఒక్క మంచంమీద పడుకున్నవాళ్లమే. పెళ్లిళ్లయి కాపరానికి వెళ్లాక తరుచు కలుసుకోడానికే వీలుండేదికాదు. ఇదుగో ఆమధ్య రెండేళ్ల యిందనుకుంటా, దాని చిన్న కొడుకు లారీక్రిందపడి చచ్చిపోయాడంటే వోసారి వెళ్లి పరామర్శ చేసి వచ్చాను. అప్పటికి కోడలు వాళ్ల వాళ్లతో పుట్టింటికి వెళ్లిపోయిందిలే. అయితే అమ్మాయి పుట్టిల్లు మీవూరేట, మా దుర్గాంబ చెప్పింది, నీకు తెలియదా?'' అంది జానకమ్మగారు విస్తుపోతూ బుగ్గలు నొక్కుకుంటూ.

పార్వతి దగ్గరనుండి సమాధానం ఆశించకుండానే "నిజమేలే ఏం తెలుస్తుంది ఒక్కవూరైతేమాత్రం. తెలియదు కాబట్టే ధైర్యంగా వచ్చి మిమ్మల్ని ఇల్లడిగింది. నిజానిజాలు ఎవడికి తెలుస్తాయిలే అని.

మొదట్లో తెలియక ఇస్తే ఇచ్చారు కాని, వెంటనే వెళ్లగొట్టేయండమ్మా. లేకపోతే పండటి మీ సంసారంలోకూడ చిచ్చు పెట్టగలదు'' అని ఆవిడ ఏమాత్రం సంకోచం లేకుండా అనేస్తూంటే,

రఘు, పార్వతులకి మనస్సు చివుక్కుమంది.

"కన్న కొడుకు మనస్సు, ప్రవర్తన తెలిసి వుండీ, అంత నీచంగా వూహించి, ఆభయాలు పైకే ఎలా వ్యక్తం చెయ్యగలుగుతోంది'' అనే భావం ఇద్దరిలోనూ కలిగింది.

సిగ్గుతో అవమానంతో ఇంక అక్కడ ఉండలేక కాఫీగ్లాసు చేత్తో పట్టుకుని హాల్లోకి వెళ్లిపోయాడు రఘు.

క్రోధావమానాలతో అంతరంగం ఉడికి పోతూంటే చెప్పడానికి మాటలే దొరకనట్లు, అత్తగారి కెలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనంగానే నిలబడింది పార్వతి. ఆమెకి అత్తగారంటే అదివరకైనా మంచి అభిప్రాయం, అభిమానం ఏమీలేవు. ఈ సంభాషణతో ఆమె అంటే ఒక విధమైన ఏహ్యభావం కూడ తలెత్తింది.


"చూడమ్మా నే నిలా అంటున్నానని ఏమీ అనుకోకు. రఘు బుద్ధిమంతుడే. నాకు తెలుసు. అయినా రోజు లెలా మారతాయో మనం చూడొచ్చామా. నీ యింటిని కాపాడుకోవలసిన బాధ్యత నీమీదేవుంది. ఇంత చదువుకున్నావుకాని, కొంచెం అయినా దూరం ఆలోచించకుండా దానిమాటలు నమ్మి ఇల్లెలా ఇచ్చావో అర్థం కావడం లేదు. ఇప్పుడైనా మించిపోయిందేంలేదు. వేరే ఇల్లు చూసుకుని వెంటనే వెళ్లి పొమ్మను. మా అత్తగారువాళ్లు వచ్చారు మాకే యిల్లు చాలడంలేదని చెప్పు. నీకు మొహమాటంగావుంటే నేనే చెప్తాను'' అంది జానకమ్మగారు కోడలి నుద్దేశించి.

పొంగివస్తున్న ఆగ్రహం, ఆవేశం ఆమె నింక మౌనంగా ఉండనివ్వలేదు.


"లేదత్తయ్యాగారూ. రాధ అలాంటిది కాదు. చిన్నప్పటినుండే నాకు తెలుసు. తన మొదటి భర్త పోయిన సంగతి కూడ నాకు తెలుసు. తనిమధ్యనే మళ్లీ పెళ్లి చేసుకుంది. అతనే విదేశాలలో ఉన్నాడు. అతని వూరు, పేరు కూడ నాకు చెప్పింది. నాకే సరిగా జ్ఞాపకంలేదు. పాత అలవాటుచొప్పున మీతో అలా చెప్పేశాను'' అంది వేణుగోపాలరావు ఇంటిపేరు వూరు వివరాలిస్తే, ఖర్మకొద్దీ వాళ్లతో కూడ ఈవిడకేమైనా బంధుత్వంవుంటే కొంప మునుగుతుందనే భయంతో.

"అదా సంగతి. అయితే నీ కన్నీ తెలుసన్నమాట'' అంది అదోలా కోడలికేసి చూస్తూ.


ఆ చూపులని తప్పించుకోడానికి తల వంచుకుని, "అన్నీ తెలిసే ఉండమన్నాము'' ఇప్పుడు మధ్యలో వెళ్లిపొమ్మంటే ఎక్కడికి వెళ్లిపోతుంది. తన కిక్క డెవరూ




కొత్తకోడలా! కుడిపాదం పెట్టమ్మా!


క్రొత్తకోడలితోపాటు — క్రొత్తపవర్‌టిల్లర్‌కూడ వచ్చింది!

రాజు రథమెక్కి ఊరేగేవాడట నారాజు పవర్ టిల్లర్ నడుపుతున్నాడు!

మా కోడలు మహాలక్ష్మి పాదం పెట్టినవేళ
మా అబ్బాయి పవర్‌టిల్లర్ తెచ్చినవేళా విశేషం

నువుచెప్పరా బుజ్జీ! ఎవరిమాట నిజం? అమ్మ దొంగా! ఇద్దరిమాట నిజమంటున్నాడు!
KIRONI

[illegible]రు కూడ. అయినా రాధ చేసినదాంట్లో మాకేమీ తప్పు కనిపించలేదు. అందుకే మొదట్లో అడగ్గానే ఏమీ సంకోచించకుండా ఇంట్లో ఉంచుకున్నాము'' అంది పార్వతి.

జానకమ్మగారు మూతి మూడు వంకర్లు తిప్పి అక్కడనుండి లేచి వెళ్లిపోయింది.

''కోడలికి స్నేహితురాలేటుగా. ఇంక

## నిరీక్షణ

మా కిష్టమయి పెట్టుకున్నప్పుడు మా పెత్తనం ఏముందిలే. ఏదో పెద్దవాళ్లం కాస్త మంచీ చెడ్డా తెలిసినవాళ్లం కనుక మాకు తోచినది చెప్పబోతాం. బాగుపడే యోగంవుంటే వింటారు. లేకపోతే అనుభవిస్తారు'' అంటూ, వాళ్లే ఆ అవినీతిని ప్రోత్సహించి ఆశ్రయం ఇచ్చారని ధ్వనించేటట్లు, కొడుక్కు వినిపించేలా అని గదిలోకి వెళ్లిపోయింది.

కొడుకూ కోడలు తన ప్రతిపాదనని బలపరచలేదని అప్పుడే ఆవిడ అలకపాన్పు ఎక్కి పడకేసింది.

చిన్నప్పటినుండి తల్లి మనస్తత్వాన్ని పట్టుదల ఎరిగివున్న రఘుకి అప్పటి

ఆవిడ స్థితి తెలుసుకోడం ఏమంత కష్టం కాలేదు. అందుకే పరిస్థితిని చక్కబరుద్దామనే ఉద్దేశ్యంతో, తల్లి వెనకే నెమ్మదిగా వెళ్లి—

"అంత నిష్ఠురం చెయ్యడానికి నీ మాట కాదన్నానా? నెమ్మదిగా ఆవిడకి చెప్తాంలే వేరే ఇల్లు చూసుకోమని.....

"నువ్వులేచి మొఖం కడుక్కుని చీర మార్చుకుని తయారుకా. కాస్సేపలా ఎక్కడైనా తిరిగొద్దాం" అన్నాడు ప్రసంగం వేరుదారి పట్టిస్తూ. కొడుకుచేత ఒకటికి రెండుసార్లు బ్రతిమాలించుకొని ముస్తాబవడానికి లేచింది జానకమ్మగారు. తనూ బట్టలు వేసుకొస్తానని మేడమీదికి వెళ్లిపోయాడు రఘు.

ఖిన్నవదనంతో తనకోసమేఎదురుచూస్తూ గదిలో నిలబడివున్న భార్యని చూడగానే ఏవేవో భావాలు హృదయాన్ని ఆవరించుకోగా ఒక్క క్షణం తప్పు చేసినవాడిలా గుమ్మంలోనే ఆగిపోయాడు. భర్త మనస్థితి గ్రహించిన పార్వతి తనే రెండడుగులు ముందుకు వేసి, "నన్ను క్షమించండి. అనాలోచితంగా నేను చేసిన పనికి మీరింతగా అవమానింపబడతారని నేను అనుకోలేకపోయాను. కన్నతల్లి అయివుండీ, చిన్నప్పటినుండీ మీ ప్రవర్తన ఎరిగివుండీ ఆవిడంత నీచంగా ఎలా ఆలోచించగలిగారో, నిస్సంకోచంగా ఆ మాటని పైకే ఎలా అనేశారో నా కర్థం కావడంలేదు. ఆనాడే మీ మాట విని రాధని వేరే ఎక్కడైనా ఇల్లు చూసుకోమంటే బాగుండేది" అంది తల వంచుకుని.

రఘు మృదువుగా ఆమె తల పైకెత్తి ఆప్యాయంగా ఆమె కళ్లలోకిచూస్తూ,

"అమ్మ సంగతి నాకు చిన్నప్పటినుండీ తెలిసిందేకద. ఎంతమాటైనా అనేయడానికి ఆవిడ కొంచెం కూడ వెనకముందు చూడదు. అవిడ అన్నదాంట్లో నిజంలేకపోయినాసరే, దానివల్ల ఎదుటిమనిషి ఎంత బాధకు గురిఅయినాసరే ఆవిడ లెక్కచెయ్యదు. అందుకే ఆవిడమాటలకి బాధపడడం ఏనాడోమానేశాను. కాని కాని ఆవిడ నాటిన అనుమాన బీజం నీతో పాదుకొని మొలకెత్తి కొమ్మలు రెమ్మలు వేస్తుందేమోననేదే నాభయం" అంటూంటే పార్వతి అతని హృదయంమీద వాలిపోయి,

"అంతమాటనకండి. మీ మంచితనానికి రంగులుపూసి దానికింకో మారుపేరుపెట్టేటంత దిగజారిపోలేదు నే నింకా" అంది కన్నీళ్లునిండిన కళ్లతో భర్త ముఖంలోకి చూస్తూ.

అభిమానం, అనురాగంతో హృదయం నిండిపోగా, మౌనంగా ఆమె తల నిమిరి కన్నీరు ఒత్తుతుంటే,

"ఇంకా అవలేదా అబ్బాయి?" అంటూ కంచుగంటలా క్రిందనుండి జానకమ్మగారి గొంతు వినిపించింది.

చిన్నగా నవ్వుతూ భర్త కళ్లల్లోకి కొంటెగా చూసింది పార్వతి.

"అయిపోయిందమ్మా. వచ్చేస్తున్నా" అంటూ తల్లికి సమాధానం చెప్పి, చేతులలోవున్న పార్వతిని వదిలేసి, బట్టలు వేసుకుంటూ, "నేను కాస్సేపు వాళ్ల నెక్కడికైనా తీసుకెడతానుకాని, నువ్వోసారివెళ్లి రాధని పలకరించిరా పాపం. అమ్మ అన్న మాటలన్నీ వినిపించాయేమోకూడ. ఏమీ బాధపడవద్దని చెప్పి క్షమార్పణ కోరుకురా. కావి, ఇంకో సంగతి. ఆవిడ నెమ్మదిగా ఎక్కడైనా ఇల్లు చూసుకుంటేనే మంచిదేమో. ఒకసారి ఆవిడమీద దురభిప్రాయమంటూ కలిగాక అమ్మ ఇంతటితో వదిలిపెట్టదు. రోజూ ఏదో ఒకటి అంటూంటే వినడానికి మనకే కష్టంగా ఉంటుందే, ఇంక ఆవిడ కెంత బాధగా వుంటుందో చెప్పు. అలాగని మనం వూరుకోలేక అమ్మ కేదైనా సమాధానంచెప్తే మన కుటుంబంలో కలతలు రావడంతప్ప వేరే ప్రయోజనం ఏమీ ఉండదు" అన్నాడు.

"తనెక్కడున్నా మన సహాయం తనకి తప్పకుండా ఉంటుందని చెప్తాను. నేను మధ్య మధ్య వెళ్లిచూసి వస్తూంటాను" అంది పార్వతి, రఘు విడిచిన బట్టలు స్టాండుమీద సర్దుతూ.

(సశేషం)










చదువుతున్న పేపరు మడచి బల్ల మీద పెట్టి లేచినుంచుని, "ఎవరూ?" అన్నారు గోపాలం.

బైట తలుపు మీద తడుతున్నచప్పుడు ఆగిపోయింది.

గోపాలం బైటకు వచ్చి తలుపుతీశాడు. వరండాలో లైటువెలుగు తలుపుతీసిన మేరా పరుచుకుంది. గోపాలం బైట నుంచున్నవ్యక్తిని పరీక్షగా చూశాడు.

"గోపాలంగారిల్లు ఇదేనాండీ?" చీకట్లో నుంచున్న ఆకుర్రాడు ముందుకు వచ్చి అడిగాడు. ఆకుర్రాడికి పదహారేళ్లుఉంటా యెమో. ఎర్రగా, సన్నగా ఉన్నాడు. బఫ్ కొట్టిన క్రాపు.

"ఇదే. ఎవరుకావాలి?" అడిగాడు గోపాలం.

"గోపాలం గారు."

"నేనే గోపాలాన్ని."

"మీరేనా." అని రెండుక్షణాలు ఆగి "మీతో ఒకచిన్నివిషయం చెప్పాలండీ." అన్నాడాకుర్రాడు.

"నాతోనా?"

కుర్రాడు తలూపాడు.

"ఏమిటి?"

కుర్రాడు చెప్పబోయి ఆగిపోయాడు. పెదాలు ఒణుకుతున్నాయి.

"మీకు......... శ్రీను తెలుసా?" అని గోపాలం ముఖంలోకి పరీక్షగాచూశాడు.

"శ్రీను?"

"నల్లగా పొట్టిగా ఉంటాడు. స్ఫోటకం మచ్చలు............"

"ఓహ్! వాడా. తెలుసు.ఏం?"

"శ్రీను కారుక్రింద పడ్డాడు."

గోపాలం ఉలికిపడ్డాడు.

"మొన్నసాయంత్రం షాపునుండివస్తుంటే జరిగింది. అరగంట క్రిందటే స్పృహవచ్చింది. మిమ్మల్ని చూడాలంటున్నాడు."

గోపాలం చిన్నగానిట్టూర్చి తలుపుకు ఆనుకుని నుంచున్నాడు.

"మీరువస్తే .......... హాస్పిటల్‌కు తీసుకు వెడతాను."

"సరె. పద."

గోపాలం ఇంట్లోకివెళ్ళి గుడ్డలుమార్చుకుని తలుపుదగ్గరగా వేసి వరండాలోకి వచ్చాడు.

"అన్నపూర్ణా! తలుపులు వేసుకో. నేను బైటకువెడుతున్నాను. అరగంటలో వచ్చేస్తాను." భార్యనుద్దేశించి అని మెట్లు దిగాడు.

చల్లటిగాలివీస్తోంది. వెన్నెలమసకమసకగా కురుస్తోంది. కచేరీలో కొడ్తున్న గంటలు గాలిలో తేలి వడిఆగిఆగి వినిపించాయి. ఇద్దరూ ప్రక్క ప్రక్కగా వడుస్తున్నారు. బజార్లో కొట్లుఅప్పటికే కట్టివేశారు. గోపాలం సిగరెట్‌వెలిగించాడు. కాలర్‌పైకిలాగి మెడనిండా కప్పుకున్నాడు. కుర్రాడివంకచూచాడు. కుర్రాడు తలవంచుకుని రోడుమీదున్న చిన్న రేకుముక్కను తన్నుతూ నడుస్తున్నాడు.

"నీపేరూ?" అడిగాడుగోపాలం.

కుర్రాడు తలెత్తి గోపాలంవంక చూశాడు.

"చిట్టి."

"ఏక్సిడెంటు ఎలా జరిగింది.?"

"నాకూసరిగా తెలియదు. శ్రీనుఉండేది మాఇంటి ప్రక్కనే. మొన్ననేను మేటనీకివెళ్ళి ఇంటికి తిరిగి వచ్చేసరికి మా అమ్మచెప్పింది. మొన్నటినుంచి శ్రీను దగ్గరే ఉన్నాను. శ్రీను....... చాల మంచివాడండీ...

చిట్టిమాటల్లోని గాద్గదికం వలన మాటలు ఎక్కడికక్కడ తెగిపోతున్నాయి.

"దెబ్బలు బాగా తగిలాయా?"

"అలానే ఉందండీ. అసలు సంగతి హాస్పిటల్లో అడుగుతే ఎవరూ సరిగా చెప్పడం లేదు. రక్తంబాగా పోయిందంటున్నారు ఫర్వాలేదు. కోలుకోవచ్చు. అయినా చెప్పలేం.... అంటున్నారండీ...."చిట్టిగొంతు బొంగురుపోయింది. చెప్పేవాడల్లా ఆగి తలవంచుకుని నడవసాగాడు.

"చిట్టీ!"

చిట్టి తలెత్తలేదు.

"ఊఁ" అన్నాడు.

"శ్రీను వాళ్లవాళ్లు వచ్చారా?"

చిట్టి తలెత్తాడు.

"శ్రీనుకు ఎవరూ లేరండీ." అన్నాడు. ఆమాటలో బాధమెలికలుతిరిగింది. చిట్టి కళ్ళల్లో నీరు తిరుగుతుంది. తిరిగి తల వంచుకున్నాడు.

గోపాలం సిగరెట్ రోడ్డుప్రక్క కాలవలోకి విసిరివేశాడు.

శ్రీనుకు పద్నాలుగు సంవత్సరాలుంటాయేమో, నల్లగా, పొట్టిగాఉంటాడు. ముఖంనిండా స్ఫోటకంమచ్చలు. తలకు తైలసంస్కారం నిత్యం ఉండదు. పెదాలు ఎప్పుడూ నవ్వుతూ ఉంటాయి. లోతుకుపోయిన అతని కళ్లల్లో విషాదం ద్యోతకమౌతుంటుంది. ఇంతకుముందు శ్రీనుప్రతిరోజూ గోపాలం ఇంటికి వస్తుండేవాడు. ఓ అరగంటసేపు ఉండి, వాళ్లింట్లో అన్నిపనులు అడిగినా అడగకపోయినాచేసి పెడుతుండేవాడు. శ్రీను వేసుకునేగుడ్డలు మట్టికొట్టుకుని మురికిగా ఉండేవి. శ్రీను అవతారం చూస్తే గోపాలానికి చెప్పలేని అసహ్యం వేసేది. చివరకు ఒకరోజు భార్యతో "వాణ్ణి మనింటికి రానీయకు." అన్నాడుగోపాలం.

"ఎవరిసంగతి మీరనేది?" అన్నది అన్నపూర్ణ.

"ఇంకెవరిసంగతి. వాడే—శ్రీను."

"ఎందుకు?"

"వాడి అవతారం చూస్తేనే డోకు వస్తుంది. దొంగ రాస్కెల్."

"దొంగపనులేమీ చేయలేదు కదా."

"చేస్తే............?"

"వాడు చేయడు. అటువంటివాడు కాదు."

గోపాలంకోపం మిన్నుముట్టింది. "అన్నపూర్ణా! వాడు మనింటికి రావడం నాకు సుతారమూ ఇష్టంలేదు. అంతే."అన్నాడు.

అన్నపూర్ణ భర్త ముఖంలోకి పరీక్షగా చూసింది. తిరిగి ఏదో అనబోయింది కాని, అనలేదు.

ఆమరుసటిరోజు శ్రీను వాళ్లింటికి వచ్చినప్పుడు అన్నపూర్ణకు ఆసంగతి ఎలా చెప్పాలో అర్థంకాలేదు. శ్రీను ఒక అర్థగంట కూర్చుని వెళ్లిపోతుంటే.

"శ్రీనూ" అన్నది అన్నపూర్ణ.

శ్రీను ఆగి ఆమెముఖంలోకి చూశాడు.

"ఏమిటండీ."

కావాలని హృదయాన్ని కఠినంచేసుకోవడం కష్టమే. అన్నపూర్ణ రెండుక్షణాలు తటపటాయించింది. "రేపట్నుంచి మా ఇంటికి రాకురా." అన్నది మాటలు తడబడుతూంటే.

శ్రీను నిర్ఘాంతపోయాడు.

"నిజంరా."

శ్రీను తేరుకుని, "దేనికండీ"అన్నాడు.

"దేనికీలేదు.. నువు......ఏం లేదు..."

"నేనేంచేశానండీ?"

అన్నపూర్ణ తలవంచుకుంది. "నువ్వేమీ చేయలేదు. నువ్వు ఇక్కడికి రావడం నాకిష్టం లేదు. అంతే." అన్నది తలవంచుకునే.

శ్రీను తిరిగి మాట్లాడలేదు. తడబడే అడుగులతో మెట్లుదిగాడు. అన్నపూర్ణవంకచూసి రెండుచేతులూ జోడించి నమస్కరిస్తుంటే అతనికళ్లల్లో నీళ్లు జారిబుగ్గల మీదుగా కారిపోతున్నాయి. ఇల్లుదాటి రోడ్డుమీదికి వస్తూ వెనక్కు తిరిగి చూడాలని అనిపించినా చూడలేదు. కుళ్లికుళ్లి ఏడుస్తున్న తనహృదయం ఆక్షణంలో ఆగిపోయినా బావుండు అనిపించింది శ్రీనుకు.

ఆతరువాత శ్రీను ఇంటికి ఎప్పుడూ రాలేదు. కాని, రోజూ మెకానిక్‌షాపుకు ఆదారినేవెడుతూ దూరంగా నుంచుని ఆఇంటివైపే రెండు నిమిషాల పాటు తదేకంగా చూసేవాడు.

అడుగుల చప్పుడు విని ముప్పైరెండో బెడ్‌మీద పండుకున్న శ్రీను కళ్ళు మెల్లగా తెరిచాడు. ఎదురుగా గోపాలం, చిట్టి ప్రక్కప్రక్కగా నుంచున్నారు. శ్రీను లేవబోయి వీలుకాక బాధగా మూలిగి పండుకున్నాడు. తలదగ్గరనుండీ నడుంవరకు బేండేజితో నిండిపోయింది.

గోపాలం ముందుకువంగి, "ఎలా ఉంది?" అడిగాడు.

"బాధగా ఉంది." అన్నాడు శ్రీను.

"వారం రోజుల్లో కోలుకుంటావులే". అన్నాడు గోపాలం.

శ్రీను పేలవంగా నవ్వి గోపాలం చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు.

"అన్నపూర్ణ అక్కయ్యగారు వచ్చారా?"

"రాలేదు."

శ్రీను గోపాలంచేతిని చిన్నగానొక్కి చేయివదిలాడు. కళ్ళుమూసుకున్నాడు. కనుకొలుకులో నీటిబిందువులు లైటు వెలుగులో మెరుస్తున్నాయి.

అంతలో నర్సు వచ్చి. "రెండునిమిషాలు బైటఉండండి. పెద్దడాక్టరుగారు రవుండ్స్‌కు వస్తున్నారు." అన్నది.

గోపాలం చిట్టి బైటకు వచ్చి వరండాలో నుంచున్నారు. గోపాలం సిగరెట్ వెలిగించి గోడకు అనుకుని నుంచున్నాడు. చిట్టి తోటలో క్రోటన్స్ మీద పడుతున్న వెలుగులోకి చూస్తుండిపోయాడు.

గోపాలం ఇంటికి తిరిగి వచ్చేసరికి పన్నెండు దాటింది.

అన్నపూర్ణ తలుపులుతీస్తూ, "ఎక్కడికి వెళ్లారు?" అడిగింది.

"హాస్పిటలుకు." అన్నాడు గోపాలం విసుగ్గా.

"ఎందుకు?"

గోపాలం మాట్లాడలేదు. నిద్రవముంచుకు వస్తుంది. గుడ్డలు మార్చుకుని కాళ్ళు కడుక్కున్నాడు. మంచంమీద పండుకున్నాడు. గదిలో బెడ్‌లైట్ నీలంగా వెలుగుతోంది.

గోపాలం భార్యవంక చూసి, "శ్రీను చచ్చిపోయాడు." అన్నాడు.

# నేనేం చేశాను?

అన్నపూర్ణ ఉలికిపడి గోపాలం ముఖంలోకి చూసింది.

"ఎప్పుడు?"

"అరగంట క్రిందట. మొన్నరాత్రి మంచం క్రింద పడ్డాడు. ఇందాకే చచ్చిపోయాడు."

అన్నపూర్ణ చాలసేపటివరకు మౌనంగా ఉండిపోయింది. చివరకు,

"వాళ్ల వాళ్లంతా వచ్చారా?" అడిగింది అన్నపూర్ణ.

"రావడానికి వాడికి ఎవరూ లేరు."

"మరి ..... కర్మాకాండ, అంతా ఎవరు చూస్తారు?"

గోపాలం దుప్పటి ముఖంనిండా కప్పుకుంటూ "ఏమో" అన్నాడు.


* * *

ఉదయంనుండి వర్షం కుండపోతగా కురుస్తుంది.


ముప్ఫైరెండు నెంబరు బెడ్ మడచి వరండాలో వేస్తుంటే నల్లటి నిక్కరు క్రిందబడింది. వంగి అందుకున్నాడు తోటి నాగరాజు. నిక్కరు బాగా మాసిపోయి ఉంది. అక్కడక్కడా రక్తం మరకలున్నాయి. జేబు బరువుగా ఉంది. చేయి పెడితే చిన్న పుస్తకం దొరికింది. తెరిచాడు. మధ్యలో రెండురూపాయలకాయితం మడతపెట్టి భద్రంగా ఉంది. అటూ ఇటూ ఒకసారి చూసి ఆపుస్తకాన్ని తనజేబులో పెట్టుకున్నాడు నాగరాజు. నల్లనిక్కరు మడచి బెడ్‌క్రింద పెట్టాడు. వార్డులోనుండి బైటకువచ్చి వరండా చివరకు వచ్చాడు. జల్లు పడుతుంది. బీడీతీసి వెలిగించాడు. జేబులోంచి పుస్తకాన్ని తీశాడు. మొదటి పేజీలో శ్రీను అని వంకరటింకర అక్షరాలతో ఎర్రపెన్సిలుతో పెద్దగారాసి ఉంది. లోపలపేజీలలో ఏవోపద్దులు లెక్కలు ఉన్నాయి. మధ్యలో ఉన్నరెండు రూపాయల కాయితాన్ని తీసి తన చేతిలో మడతలో భద్రపరచుకున్నాడు నాగరాజు. ఇంకేమైనా ఉంటాయేమోనని పేజీలు అటునుండి ఇటు ఒకసారి తిప్పాడు. చివర్లో ఒకకాయితం మాసిపోయి, మడతలు పెట్టిఉంది. మడతలున్నచోట కాయితం చిరిగి పోయిఉంది. నాగరాజు ఆకాయితం మడతలు విప్పాడు. దానిమీద పెన్సిలుతో కుదరని అక్షరాలతో, కనిపించి కనిపించకుండా ఏదో రాసివుంది. ఆకాయితాన్ని డస్ట్‌బిన్‌లో పడవేయబోతూ ఆగి నాగరాజు చదివాడు.

"అన్నపూర్ణ అక్కయ్యగారికి, శ్రీను నమస్కరించి వ్రాయునది. నేను చాల దురదృష్టవంతుణ్ణి. నేను పుట్టకముందే మానాన్న చచ్చిపోయాడు. నన్ను కని అమ్మ చచ్చిపోయింది. నన్ను రాజ్యం అక్కయ్యే పెంచింది. అప్పుడు నాకు పదేళ్లు ఉంటాయేమో, స్ఫోటకం వచ్చింది. ఆ జబ్బులో కంటికి రెప్పలా ప్రతిక్షణం నన్ను కనిపెట్టుకుంది రాజ్యం అక్కయ్య. నేను బాగుపడ్డాను. కాని, రాజ్యం అక్కయ్యకు వెంటనే స్ఫోటకం వచ్చింది. అంతే అక్కయ్య కోలుకోలేదు. నన్ను ఏకాకిని చేసి వెళ్లిపోయింది. మిమ్మల్ని చూస్తుంటే రాజ్యం అక్కయ్య గుర్తుకు వస్తుంది. మీరు అచ్చం రాజ్యం అక్కయ్యలా ఉంటారు.అందుకనే అక్కయ్యా,మీ ఇంటికి నేనెప్పుడూ వచ్చేది! కాని నేనంటే మీకు అసహ్యం కదూ. అక్కయ్యా, నిజం చెప్పండి. నేనేం తప్పుచేశాను......."

ఆ తర్వాత అక్షరాలు కాయితం మడతలలో పడి, చిరిగి పోయి కనిపించడం లేదు. ●



# ముద్దమందార




జరిగిన కథ

**తోటమాలి భార్య సింహాచలం తలలో నుంచి జారిపడిన ముద్దమందార పువ్వు వాసును గతంలోకి తీసికెళ్తుంది. గోపాలపురం బదిలీ అయిన వాసు యింట్లో పనిమనిషిగా ప్రవేశించిన సింహాచలం కొద్దికాలం తర్వాత అతని జీవితంలో కూడా ప్రవేశిస్తుంది. రహస్యంగా జరిగిన వారి కలయికను విధి బయట పెట్టబోతున్నదని తెల్సుకున్న సింహాచలం వాసును ఆ ఊరు వదిలి వెళ్ళవలసిందిగా ప్రార్థించటమే గాకుండా అతని పేరును కూడా బయట పెట్టనని వాగ్దానం చేస్తుంది. అంతకంటే ఏమీచేయలేని వాసు సెలవు మీద వెళ్లిపోయి, మరో ఊరికి ట్రాన్స్‌ఫర్ అవుతాడు. వాసు పెళ్లి నిశ్చయం అవుతుంది. మళ్లీ గోపాలపురం వెళిన వాసు సింహాచలాన్ని కల్సుకుని తనకు వివాహం నిశ్చయం అయినట్లు చెప్తాడు. ఆమె సంతోషాన్ని వెలిబుచ్చుతుంది.**

## 5

రాధ తల్లిగారిని వీలైనంత త్వరలో వెనక్కు పంపించేయాలని నిర్ణయించుకున్నాను. నేనూ, రాధా కలిసి ఆవిడకు జూ, మ్యూజియం, అడయార్ మర్రిచెట్టు, లైట్‌హౌస్, బీచి, కపాలి, పార్థసారథి గుడులు, అన్నీ ఓ వారం రోజుల్లో చూపించేశాము. మేం ముగ్గురం, భాస్కరం, సుమతి వాళ్లబ్బాయీ కలిసి మహాబలిపురం కూడా చూసేశాం.

అన్నీ అయిపోయాయి. ఇంక ఆవిడ వెళ్లాలి. "మరో నాల్రోజులు గడిచాక ఇహనే వెళ్తానోయ్. పాపం అన్నీ చూపించేశావు" అందావిడ. నా శరీరం ఆనందంతో రెట్టింపయ్యింది. రాధ నాకేసి చూసి, కళ్లతో వెక్కిరించి, "అప్పుడే వెళ్తావా, ఇంకో వారం పదిరోజులుండి వెళ్దుగాని లేమ్మా." అంది. నాకు కోపం పెట్రేగిపోయింది. కానీ ఆవిడ తెలివైనది. "వుండడానికి ఏంపోయింది? ఎన్నాళ్లయినా, హాయిగా వుండచ్చు. కానీ అవతల మీ నాన్నగారు ఒక్కరూ వుండాలి. వంటావిడ వంట ఆయనకు నచ్చదు. నేనే చెయ్యాలి" అంది.

"అవునవును" అన్నాను నేను వుత్సాహంతో.

ఆరోజే ఆవిడకి ఒక చీర, వరంధామయ్యగారికి పంచలచాపూ, కండువా వగైరాలు తీసేసుకున్నాను. మర్నాడు ఆవిడ ప్రయాణమయ్యింది. ఆవిడను సాగనంపి, మౌంటురోడ్డులో ఓ సినిమా హాల్లోకి జొరపడ్డాము.

"అరవ సినిమానా?" అంది రాధ తేలుకుట్టినట్లు గెంతి, తిరిగి సరిగ్గా కూర్చుంటూ.

"అవును. ఇది మద్రాసు" అన్నాను.

"అయితేనేం? మన తెలుగు సినిమాలు ఎందుకుండవు?" అంది. సినిమా సాగుతున్నా, 'వాడెందుకు అలా అరుస్తాడు? ఆ అమ్మాయేమంటుంది? వీడేమిటో ఏడిచిన ముఖంలా వుంది. ఏమిటండీ ఎందుకలా నవ్వుతారు! పలకరేం" అంటూ అనర్గళంగా సతాయింపు ప్రారంభించింది.

"కొంచెం సుమ్మా యిరమ్మా" అన్నాడో తమిళుడు.

రాధ వులిక్కిపడి, "ఏమంటాడు వాడు?" అంది.

"అరవద్దంటాడా అరవ్వాడు" అన్నాను.

రాధ అభిమానపడింది.

మధ్యలో నాకర్థం కావట్లేదంది మళ్లీ.

"నాకుమాత్రం అర్థమవుతోందేమిటి? అలా _ చూడ్డమే" అన్నాను. రాధ

## ముదమందార

మాట్లాడ్డం, చూపరులు వారించడం తప్ప లేదు. నేను చూడవలసినవి రెండు సినిమాలయాయి. రెండూ ఒకేసారయ్యాయి.

వుస్సురుమంటూ యింటికి చేరాము.

గడియారం అరగంట కొట్టి ఊరుకున్నది.

ఆకలి చుర్రుమంది.

'పదార్థాలన్నీ నీళ్ళుకారాయి.

మేమూ నీళ్ళుకారాము. ఆవురుమంటున్న ఆకలిని, చల్లార్చి, స్పృహ తెలీకుండా తెల్లారేవరకూ నిద్రపోయి, భళ్ళున తెల్లారాక లేచాము.

మా దాంపత్య జీవితం అలా ఆరంభమయ్యింది.

*   *   *

గతం తల్చుకోడం నాకు దైనందిన కార్యక్రమాల్లో ఒకటయిపోయింది. పనీ పాటా లేకపోడం దానికి మరో దోహదమిచ్చింది. పొద్దున్న కాఫీ టిఫినయ్యాక, మధ్యాహ్నం భోజనం అయ్యాక, రాత్రి పడుకునే వరకూ ఎప్పుడూ గతాన్ని గురించిన తలంపే! నాగతం తల్చుకుంటే జీవితేచ్ఛ నశించేది. అయినా బండగా జీవితాన్ని నెట్టుగలిగి అంత నా మనస్సు బండబారిపోయింది. నేను ఆత్మహత్య చేసుకుంటే— నాతోపాటు ఒక పరమరహస్యం అడుగంటిపోతుంది. అది కనీసం తెలియవలసిన వాళ్ళకు తెలియాలి.

ఒక అమాయక జీవితాన్ని బలి తీసుకున్నందుకు నా జీవితం మోడులా అయిపోయింది.

కుర్చీలోంచి లేచి, మంచం మీద కూర్చోడం, మంచం మీంచిలేచి కుర్చీలో కూర్చోడం చివరికి నిద్రపోడం. ఇది నా కార్యక్రమమయిపోయింది.

*   *   *

అద్దంలో నా విగ్రహం చూసుకున్నాను. ఆల్బమ్ తీసి పాతికేళ్ళముందు నా ఫోటో చూసుకున్నాను. ఎంత తేడానో! ఆనాడు నా వయస్సున్నవాడికీనాడు నేను తండ్రిని. జుట్టు కళ్నేతగా నెరుస్తుంది. పోషత్వా, మంచి తిండి వుండడంవల్ల శరీరం మరీ

ముసలితనానికి లోనవ్వలేదు. అద్దంలో పరికించి చూసుకున్నాను. అవకపోడమేవిటి యీ భయ్యే వడిలో పడితే. సమర్థించుకోడానికి సిగ్గయినా వుండద్దూ.

నా సిగ్గులేని తనానికి సిగ్గేసింది.

నాకు ఎందుకో ముసలితనం ఆపాదించుకోడానికి బుద్ధి పుట్టటంలేదు. 'అర'లోంచి ఆల్బమ్ తీసి, మంచం మీద కూర్చుని, సింహాచలం ఫోటో వున్న పేజి చూశాను. సింహాచలం! నవయవ్వనంతో చక్కని అంగసౌష్టవంతో మిసమిస లాడుతూ, ఫోట్లో గడ్డిపరకతో, ఆనందంతో, మెరిసే పళ్ళతో నవ్వుతూ..మిలమిల్లాడే కళ్ళతో నాకేసి చూస్తోంది.

సింహాచలాన్ని ముసలితనంలో వూహించబోయాను. మనస్సు ఎదురు తిరిగింది. కుదరలేదు. రాధ ఫోటో చూశాను. ఊహూ ఆ రకమయిన ఆలోచన కుదరలేదు.

ఆల్బమ్ తిరిగి యథాస్థానంలో పెట్టేసి, మేడ దిగి క్రిందికి వచ్చాను. సాయంత్రం అయ్యింది. షికారుకు వెళ్ళాలనిపించింది. "రంగా కారు బయటపెట్టు" అన్నాను. రంగడు కారు బయట పెట్టాడు. కారులో కూర్చుని స్టార్ట్ చేశాను. అది తన పని తను ప్రారంభించింది.

వూరు దాటాను.

"నూజివీడు" అన్న బోర్డు దూరమయ్యింది. వూరు చివర ఆంజనేయస్వామి గుడి దగ్గర కారాపి, గుళ్ళోకి వెళ్ళి దేముడికి దణ్ణం పెట్టుకున్నాను. భాస్కరం, సుమతి గుర్తువచ్చారు. మద్రాసు వెళ్ళాలనిపించింది. కోర్కె బలీయమయ్యింది. వెంటనే కారు వెనక్కు తిప్పి, యింటికి చేరుకుని, ఓ లెదరు సూట్‌కేసు నిండా బట్టలు సర్దుకుని మేనేజర్ని పిలిచి, "మద్రాసు వెళ్తున్నాను. వారంలోగా వస్తాను." అని చెప్పి, సింహాచలాన్ని పిలిచి, "ఓ మందార పువ్వేరా కోసి పట్రా" అన్నాను. పరుగున వెళ్ళి పట్టుకొచ్చింది. కారు స్టార్ట్ చేసి "నేను మద్రాసు వెళ్తున్నాను. మందార చెట్లు, పూలు, జాగ్రత్త" అన్నాను.

కారు పరుగు ప్రారంభించింది.

మనస్సులో రమణ రూపం మెదిలింది.

# ముద్దమందార

రమణ!!

ఆ పేరు వింటేనే నా శరీరం జివ్వు మంటుంది. నవనాడులూ కృంగిపోతాయి. అసలు మద్రాసు వెళ్ళాలని కోర్కె పుట్ట డానికి కారణం భాస్కరం అనేకన్నా రమణ అనడమే న్యాయం. బెజవాడలో ఓ గంటాగి, వ్యాపార సహాధ్యాయుల నందర్నీ కలిశాను. నా కన్నా ముందు వ్యాపారంలో దిగి, ఇంకా అక్కడే వున్న తోటి వ్యాపారులు అసూయ పడ్డారు. అసూయ మానవత్వానికో చిహ్నం. అసూయ లేకపోతే ఇహ మానవుడు దైవ త్వాన్ని పొందుతున్నట్లే లెక్క. వాళ్ళంతా చేరి, "మీకేం లెండి" అన్నారు నన్ను ధనంతో కొలుస్తూ. నాకేమో వాళ్ళకేం తెలుస్తుంది? తీరా తెలియజెప్తే—జాలి పడ డానికి చీదరించుకుంటారు. ఛీత్కరిస్తారు.

బెజవాడలో భోజనం చేసి బయల్దేరాను. కారు వెధవకారు నత్త కన్నా హీనంగా పోతోంది. మనస్సు వెయ్యిసార్లు మద్రాసు వెళ్ళి, తిరిగి కార్లోకి వచ్చేసింది. రెక్కలు వుంటే ఎంత బాగుణ్ణో. విజ్ఞానం ఎంత అభివృద్ధయి మాత్రం ఏంలాభం? మనిషి చేపలా యీదగలుగుతున్నాడు కానీ, పక్షిలా ఎగురగలుగుతున్నాడా? లేదు. ఈదడానికి లేని యంత్ర సహాయం ఎగరడానికెందుకు!

కారు పాపం దరిదాపులకు వచ్చేసింది. నాలుగు మజిలీల అనంతరం మద్రాసు చేరగలిగాను. వయస్సులో వున్న రోజుల్లో అయితేనా అబ్బే ఏంలాభం? రోజులన్నీ ఒకలా వుండవు. రోడ్లన్నీ ఒకేలానూ వుండవు. వంకర్లు సహజం.

కారు శబ్దం విని, భాస్కరం బయటికి వచ్చి, "హరెరె, మీ తమ్ముడొచ్చాడోయ్ పంతులమ్మా" అని అరిచి "నూజివీడు నుంచేనా, యీ వయస్సులో కారు తోలు కుంటూ ఒక్కడివీ యింతదూరం వచ్చావా" అని మందలించాడు. ఆ మందలింపులో ఒక ఆప్యాయత వుంది. భాస్కరం కొడుకు సూర్యం పెట్టె కార్లోంచి తెచ్చి ఇంట్లో పెట్టాడు. సుమతి కూడా "ఎందుకోయ్ అంత అలసట! హాయిగా డ్రయివరున్నాడు కదా!" అంది.

"పోయింటే, కానీ తోచలేదు. రావాలను కున్నాను. వచ్చేశాను" అన్నాను.

"సరెలే, మాట్లాడుకుంటూ వుం డండి. స్నానానికి నీళ్ళు పెడ్తాను" అని సుమతి వెళ్ళిపోయింది.

* * *

సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం ముగించాము. భాస్కరం తన రూమ్‌లో నాకు పక్కవేయించి, "బాగా అలసటగా వుండుంటుంది పడుకో" అన్నాడు. నా కల సటనేది వుండదనీ, నిద్రపోవలసిన పని లేదనీ చెప్పాను. రమణను గురించి అడగా లన్న ఆత్రం ఎక్కువయిపోయింది. ఇంట్లో అడిగితే సుమతిగాని, సూర్యంగానీ విం టారు. ఎవ్వరూ వినకూడని రహస్యం అది.

భాస్కరం ఏవో కష్టసుఖాలు చెప్పుకు పోతున్నాడు. నాకు వాటిమీదంత ఆసక్తి కనబడలేదు. అయినా, వింటూ వూకొట్ట నారంభించాను. ఎప్పుడు నిద్రపోయానో తెలీదు కానీ లేచేసరికి గడియారం మూడు కొట్టింది. భాస్కరం నిద్రపోతూనే వున్నాడు. సుమతి గదిలోకి వచ్చి నన్ను చూసి, "లేబావా" అని, భాస్కరం కేసి తిరిగి, "లేవండి. ఏడయ్యింది టయి మప్పుడే" అని అతన్ని తట్టి లేపింది. భాస్కరం లేస్తూనే, "హే. రామచంద్రా కాఫీ అయ్యిందా" అన్నాడు.

"నోట్లోపొయ్యనా" అంది సుమతి.

"నెత్తిమీద పొయ్యకుండా వుంటే అదే చాలు" అంటూ భాస్కరం లేచి కూర్చు న్నాడు.

"మీ నెత్తి మీద పొయ్యలేదు, కుండా లేదులెండి లేవండి." అనేసి సుమతి వెళ్ళి పోయింది. భాస్కరం తృప్తిగా ఆవిట్టు నానందించాడు. ఆ వయస్సులో కూడా చక్కగా ఛలోక్తులు విసురుకుంటూ, ముచ్చ టగా జీవితాన్ని ఆనందంగా గడుపుతున్న వాళ్ళని చూసేసరికి నాకు ఆనందమయ్యింది.

అంతలోనే మనస్సు చివుక్కుమంది.

కలియుగంలో పాపఫలితం అప్పటికి అప్పుడే కనుపిస్తుందంటారు. అక్షరాలా నిజం. నేను చేసిన పాపమే నన్నిలా చేసింది. ఒక్కనాడు కూడా చక్కని ఆనందం నా జీవి


రేఖా, మురళీ ఆర్ట్స్
పద్మనాభం
పొట్టిప్లీడరు
దర్శకత్వం
హేమాంబరధరరావు
నిర్మాత
B. పురుషోత్తం
రచన
భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం
కోదండపాణి
స్టూడియో
ప్రసాద్
వాణీరిలీజ్

తంతో లేదు.: ఎన్ని లక్షలుంటే ఏం లాభం! ప్చ్..

కాఫీ టిఫన్లయ్యాక, "అలా వెళ్లొస్తాం" అని చెప్పి, అడయార్ బీచికి కారు మీద చేరుకున్నాము. జనం లేని చోటు





## మధ్యమందార

చూసుకుని కూర్చున్నాక, భాస్కరం తన కొడుకు సంగతితో ప్రారంభించి, వాడికి పెళ్లి చెయ్యాలనీ, ఏ పిల్లని చూపించినా వద్దంటున్నాడనీ చెప్పి, "ఒకవేళ ఎవరినైనా ప్రేమించాడేమో" అన్నాడు.

"ఆలోచనదేనికి? అడిగేస్తే పోలా" అన్నాను.

"పోతుంది. కానీ ఎలా అడగడం?"

"ఎలా ఏవుంది? 'అబ్బాయ్, నీకు పెళ్లీడు వచ్చింది. ఎన్ని సంబంధాలు చూసినా వద్దంటున్నావు. అసలు నీ మనస్సులో వున్న దేవిటి? ఒకవేళ ఎవర్నయినా ప్రేమించావా? ప్రేమిస్తే చెప్పు కుల గుణ గణాలు సరిపోతే నాకేమీ అభ్యంతరంలేదు." అని విండుగా అడిగై" అన్నాను.

భాస్కరం అవునంటూ తలూపాడు.

తరువాత, "ఈమధ్యనో విశేషం జరిగింది." అంటూ ప్రారంభించి, "రమణ దగ్గర నుంచి ఒక వుత్తరం వచ్చింది," అన్నాడు.

"ఏమని" అన్నానాత్రంగా.

"ఏముంది? మామూలే అనుకో. ఈ రకంగా డబ్బు సహాయం చేయడానికి కారణం ఏమిటో తనకు తెలిస్తే ఆత్మతృప్తిగా వుంటుందని, తరువాత నన్ను ప్రత్యేకంగా మా యింట్లో కలుసుకోవాలని, మా ఆవిణ్ణీ వాళ్లను చూడాలనుందనీ రాశాడు."

"ఏమని రాశావు" అన్నాను.

"ఏమని రాయడం ఏవుంది? ఆ సాయంత్రమే మెడికల్ కాలేజికి వెళ్లాను. అతన్ని కలుసుకున్నాను. నన్ను చూసి, బ్రహ్మానందపడ్డాడు. నా మేలు తను జన్మజన్మాలకి మర్చిపోనన్నాడు. తనకి అంత వుదారంగా సహాయం చేసిన నన్ను నా కుటుంబాన్నీ అందర్నీ చూడాలనుందన్నాడు. నే చేసే దానం గుప్తంగా వుండడం బాగులేదని అన్నాడు. నా నోట్లో వెలక్కాయ పడ్డట్టయ్యింది. ఇంటికి వచ్చి నానా ఆర్భాటం చేస్తే, సుమతి హడిలిపోతుంది. ఏవిటిదంతా అంటుంది. ఏమని చెప్పాలో తోచక, కాస్సేపాలోచించి ఓ పథకం వేశాను."

"ఏమని వేశావు" అన్నానుఆత్రం పట్టలేక.

భాస్కరం వూపిరి గట్టిగా పీల్చి, వదిలేసి, మళ్లీ ప్రారంభించాడు.

"అది నలుగురికి తెలియకూడదనీ, అసలు దానం చేసేది నేను కాదనీ, ఆడబ్బుకి కాపలాదారుణ్ణి మాత్రమేనని కనుక నా గొప్పదనం ఏమీలేదనీ చెప్పాను"

"ఆ తరువాత?"

"అతను చాలా నిరుత్సాహపడ్డాడు. తనకి యింత వుదారంగా దానం చేస్తున్న వ్యక్తిని తను చూడితీరాలనీ, ఆయనెవరైనా చెప్పమనీ ప్రాధేయపడ్డాడు. నేను కాస్సేపాలోచించి, "అలాగ ఆవేశపడక . నీ కథ చెప్తాను విను అంటూ ప్రారంభించాను.."

"చెప్పేసేవా" అన్నాను నే నాందోళనతో.


భాస్కరం నవ్వాడు. నా అమాయకతకు నవ్వాడు.

"భలేవాడివి. ఎలా చెప్తాను! విను. ఓ కథ కల్పించి చెప్పాను" అంటూ తిరిగి ప్రారంభించాడు.


"ఓ వూళ్లో ఓ జమీందారుండేవాడు. ఆయన ఒక హైస్కూలుకు వెళ్లారు. ఆ స్కూల్లో నువ్వున్నావు. ఆయన కొడుకు చిన్నప్పుడు చనిపోయాడు. ఆ కొడుకు పోలికలో నువ్వున్నావు. అంతే. ఆనాటి నుంచీ నీ బాధ్యతలన్నీ ఆయనే తీసుకున్నారు. చదువు తిండి, బట్టా అన్నీ ఆయనే భరిస్తున్నారు అయితే ఆ డబ్బుకి నేను కాపలాదారుణ్ణి మాత్రమే అని చెప్పాను. అతను ఆ జమీందారు అడ్రసు యివ్వమని పట్టుబట్టాడు. నేను మరోక్షణం ఆలోచించి, ఆయన కొంత డబ్బు నీ పేర బ్యాంకులో వేసి, అది నీ ఖర్చుకు నెలనెలా యిమ్మని చెప్పారు. ఫారిన్ వెళ్లిపోయారు. అక్కడనుంచి కొన్నాళ్లు నాకు ఉత్తరాలు వచ్చాయి. ఆతరువాత రావటంలేదు. బహుశా మరో దేశానికి మారి వుంటారనుకుంటాను. పైగా నీ చదువయ్యేవరకూ పేరు గుప్తంగా వుంచాలనీ, తరువాత తనే నీకు పరిచయం అవుతానని చెప్పారు. కనుక ఆయన పేరు నేను చెప్పలేను అన్నాను. దాంతో రమణ నీరసపడిపోయాడు" అన్నాడు భాస్కరం.

(సశేషం)


ఆరోగ్య
అనారోగ్య
పరిస్థితులలో
మహిళలు
ఆధారపడునది
లోధ్ర
ఆరోగ్య
సౌభాగ్యములకు
65 సంవత్సరముల పైగా
ప్రసిద్ధి నొందినది
Lodhra
కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు,
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)


గొంతుగ నొప్పి?
పెప్స్
శీఘ్రముగా నివారణ నిచ్చును!
పెప్స్ బిళ్లలు
- గొంతుగ నొప్పి,
జలుబులు, మరియు
బ్రాంకైటిస్‌ను...
శీఘ్రముగా శమన
పరచి నివారణ
చేయును. ఇది
పిల్లలకు కూడ
సురక్షితమైనది.
అన్ని
జనరల్ స్టోర్సు
మరియు
కెమిస్టులవద్ద
దొరుకును.
PEPS
for
COUGHS
COLDS
SORE THROAT
BRONCHITIS
SHBI-FP-7 TEL




తుషార్
వండిన
భోజనము
రుచికరమైనది...
మరియు
పుష్టికరమైనది
కూడా!
తుషార్ వనస్పతి మీ భోజనమును ఎంతో రుచిగా తయారు చేయును. అది అధిక ఆహార విలువను కూడా సమకూర్చును. ఎందుచేతనంటే, తుషార్ ఎ మరియు డి విటమిన్‌లచే బలపరచబడినది. మీ కుటుంబమునకు తుషార్‌తో వండిన రుచిగల, హితమైన భోజనమును పెట్టండి.
Tushar
తుషార్-పుష్టికరమైన, రుచిగల భోజనము కొరకు!
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, - కర్నూలు.
ASP/TI-17

# గణన యంత్రాలు, అంటే ఎలక్ట్రానిక్

## మహీధర నళినీమోహన్


వేలకొద్దీ సంవత్సరాలకు పూర్వమే కప్పీలు, తులాదండాలు, స్క్రూలు ఉపయోగించి, బరువులు ఎత్తడానికీ, దించడానికీ మానవుడు సులభ మార్గాలు కనిపెట్టేడు. వందలకొద్దీ మనుష్యులు ఎత్తలేని బరువును ఒక్కడు సునాయాసంగా ఎత్తడానికి ఇవి సాయపడ్డాయి. వీటి ఉపయోగం ఇంతవరకే.

సుమారు 200 సంవత్సరాల క్రితం ఆవిరి యంత్రాలను కనిపెట్టాక, అంతవరకు మనుష్యులు, జంతువులు చేస్తున్న పనిని ఈ యంత్రాలచేత చేయించడం మొదలు పెట్టేరు. దానితో పరిశ్రమలు వందలకొద్దీ రెట్లు అభివృద్ధి పొందేయి, మానవ నాగరికత పెద్ద పెద్ద అంగలతో ముందుకు సాగిపోయింది. అంతటితో మానవుడు సంతృప్తి పడలేదు. తన బదులు ఆలోచించి పెట్టడానికి యంత్రాలు కావాలని ఉవ్విళ్లూరేడు. ఇది నిజంగా అపూర్వమైన విషయం. ఇంతవరకూ శారీరక శ్రమను తగ్గించే యంత్రాలు తయారయాయే కాని, మానసికమైన శ్రమను తగ్గించగల యంత్రాలు తయారు చేయడం సాధ్యమనే వూహే కలుగలేదు 50ఏళ్ల క్రిందటవరకూ. మనిషికి బదులుగా లెక్కలు చేసేయంత్రాలు, చదరంగంవంటి తెలివైన ఆటలు ఆడే యంత్రాలు, ఆలోచించి హేతుబద్ధమైన నిర్ణయాలు చేయగల యంత్రాలు—మానవ మేధస్సుకి గీటురాళ్లు అనదగ్గ తెలివైన యంత్రాలు—ఇప్పుడిప్పుడే తయారవుతున్నాయి. అవి నానాటికీ అభివృద్ధి చెందుతున్నాయి. అన్ని రంగాలలోనూ ప్రవేశించి మానవ మస్తిష్కానికి విశ్రాంతి నిస్తున్నాయి! మనిషి చెయ్యలేనంత వేగంగా—సెకనుకి కోటి కూడికలు, సెకనుకి లక్ష గుణకారాలు చేస్తున్నాయి. వందలకొద్దీ మనుష్యులు ఏళ్ల తరబడి నిరంతరం శ్రమిస్తేగాని పూర్తికాని లెక్కలను ఈ యంత్రం కొద్ది రోజులలో పూర్తి చేసేస్తుంది. మనిషి అవసరం లేకుండా విమానాలను నడుపుతున్నాయి ఈ యంత్రాలు. రోగుల రోగ నిర్ణయం చేసి, మందులు వ్రాసి ఇవ్వగలవు. బ్యాంకులో ఫలానా వ్యక్తి ఎకౌంటులో ఎంత డబ్బు ఉంది, ఎంత వడ్డీ ఇవ్వాలి, అని అడిగితే క్షణంలో సమాధానం ఇస్తాయి. ఒక భాషలోవున్న పుస్తకాలను మరో భాషలోకి ప్రచండ వేగంతో తర్జుమా చేస్తాయి. ఇంతేకాదు. ఈ యంత్రాలు "ఆలోచించడం" కూడా మొదలు పెట్టేయి. ఇవి కవిత్వం వ్రాస్తున్నాయి, సంగీతంలో కొత్త మెట్లు కనిపెట్టి బీతోవెన్, మొజార్ట్‌లకు మెరుగులు దిద్దుతున్నాయి. అంతరిక్షయానంలో మానవుడు చెయ్యలేని క్లిష్టమైన లెక్కలనుక్షణంలో చెయ్యేవంతు వ్యవధిలో చేసి, ముందర చేయవలసిన పనిని కూడా సూచిస్తున్నాయి.




ఈ యంత్రాలకు ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు (ఎలక్ట్రానిక్ గణన యంత్రాలు) అని పేరు. మానవజాతి చరిత్రనే మార్చివేయగల బహుశక్తివంతమైన, తెలివైన ఈ యంత్రాలను గురించి, అవి పనిచేసే పద్ధతులను గురించి కొద్దిగా తెలుసుకుందాం.

ఇంతటి తెలివైన పనులనుచేస్తున్నా ఈ యంత్రాలు నిజంగా "తెలివైనవేనా? అవి మన మెదడును పోలి ఉంటాయా?" కాదు. కాదు. వాటికీ మన మెదడుకీ ఆకారంలో సామ్యం ఏమీలేదు. చిన్న ఇనుపపెట్టె సైజు మొదలు బ్రహ్మాండమైన భవనం అంతా ఆక్రమించే సైజు వరకూ రకరకాలున్నాయి. పరిమాణంలో భేదాలున్నట్లే అవి చేయగల పనులలో, జ్ఞాపకశక్తిలో, వేగంలో ఎన్నెన్నో భేదాలున్నాయి. వీటికి నిజంగా తెలివి తేటలు మనకు తెలిసిన అర్థంలో ఉన్నయ్యా అంటే చెప్పడం కష్టం. వీటికి ప్రతి చిన్న విషయము వరుసగా వివరంగా చెప్పవలసిందే. మనం చెప్పకుండా వదిలేసిన విషయాలు ఊహించి చెయ్యడం వీటికి రాదు. ఈ విషయంలో ఇవి వట్టి మొద్దు అబ్బాయిలు. అయితే, ఒకసారి సరిగ్గా ఏం చెయ్యాలో వూసగుచ్చినట్టు చెప్తే ఇవి మన కన్న లక్షల కోట్ల రెట్ల వేగంతో అతి నిర్దుష్టంగా పని చేసుకుపోతాయి. అదిగో ఆ వేగమే వాటి ప్రత్యేకత.




(1 వ బొమ్మ)

ఈ కంప్యూటర్లలో ఎనలాగ కంప్యూటర్లు, డిజిటల్ కంప్యూటర్లు అని రెండు రకాలున్నాయి. కారు స్పీడోమీటర్లు, థర్మామీటర్లు, రైల్వేస్టేషన్లలో బరువులు తూచే యంత్రాలు—ఇవి అన్నీ ఎనలాగ్ కంప్యూటర్ల

# కంప్యూటర్లు ఆలోచించే శక్తికల యంత్రాలా ?

వంటివే. వీటిలో కారు వేగము, ఉష్ణోగ్రత, వస్తువు బరువువంటి వాటిని కదిలే ముల్లు లేక కదిలే పాదరసం సూచిస్తుంది. ఎనలాగ్ కంప్యూటరులలో ఇంచుమించు ఇదే పద్ధతి. డిజిటల్ కంప్యూటర్లలో ఇవి అంకెలతో సూచింపబడుతాయి. మోటారు సైకిలు ఎన్ని మైళ్ళ ప్రయాణం చేసిందో చూపే మీటరు ఇందుకొక చక్కని ఉదాహరణ. పైన చెప్పిన వింత వింతపనులు చేసేవి డిజిటల్ కంప్యూటర్లే. ఇవి బహువేగంగా బహు నిర్దుష్టంగా పని చేస్తాయి. వీటి నిరుష్టత్వానికి ఒక పరిమితి అంటూ లేదు. అందులో అమర్చిన ఎలక్ట్రానిక్ పరికరాలను బట్టి అవసరమైనంత నిర్దుష్టత్వాన్ని సాధించవచ్చు. ఈ పని ఎనలాగ్ కంప్యూటర్ల వల్ల కాదు.


ఈ వ్యాసంలో డిజిటల్ కంప్యూటర్లని గురించి మాత్రమే తెలుసుకుంటాం. కనక ఇటుపైనుంచి కంప్యూటర్ అనే మాటని దీని అర్థంలోనే వాడుకుందాం.

## కంప్యూటరు భాష

మొత్తం మీద కంప్యూటర్లే చేసేపని అల్లా అంకెలను లెక్కించడమూ, కూడడమూ మాత్రమే. దాని ఆలోచన, తర్కం వగైరా గారడీ అన్నీ ఇదిగో ఈ లెక్కించడం, కూడడంవల్లనే సాధ్యం అవుతున్నాయి. అది తన లెక్కలలో మనం వాడుకునే 0,1,2,3,4,5,6,7,8,9 అనే పది అంకెలను వాడుకోదు. అది ఉపయోగించేవి 0,1 అనే రెండే రెండు అంకెలు.

ఈ రెండు అంకెలే వాడుకోడం ఎందుకు? దానివల్ల ఉపయోగం ఏమిటి? అసలు రెండే రెండు అంకెలతో పని ఏమి జరుగుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోకుండా ఎదరకు వెళ్ళడం అసాధ్యం కాదు. ఈ కంప్యూటర్ల రహస్యం ఇందులోనే ఇమిడి ఉంది.

నిన్ను ఒక గదిలో పెట్టి తాళం వేశారనుకో. బయట ఎక్కడో ఉన్న నీ స్నేహితుడికి నీ సంగతి తెలుపుకోడానికి ఒకే ఒక సాధనం ఎలక్ట్రిక్ దీపపు స్విచ్చి మాత్రమే అందుబాటులో ఉందనుకో. నీ గదిలో ఉన్న స్విచ్చి వేస్తే బయట వెలిగే దీపాన్ని దూరాన ఉన్న నీ స్నేహితుడు గమనిస్తున్నాడు. ఆ దీపాన్ని వెలిగించడం, ఆర్పడం అనే రెండు ప్రక్రియలతో నీ స్నేహితునికి వర్తమానం పంపించవచ్చు. టెలిగ్రాములు పంపించడానికి వాడే మోర్సు సంకేత పద్ధతి కూడా సరిగ్గా ఇటువంటిదే. అందులో చుక్క, గీత అనే రెండే రెండు గుర్తులని రకరకాలుగా మేళవించి ఏ సందేశం కావాలన్నా పంపగలుగుతున్నారు. కంప్యూటర్లలో కూడా సరిగ్గా ఇదే విధంగా సున్న, ఒకటి అనే రెండే రెండు గుర్తులు వాడుతారు.




(4 వ బొమ్మ)

కంప్యూటరులలో ముఖ్యంగా ఉండేవి స్విచ్చిలే. అవి దీపాలు వెలిగించే మామూలు స్విచ్చిలు కావు. ఎలక్ట్రానిక్ పరికరాలతో సెకనులో పదిలక్షల వంతు వ్యవధిలో మూసుకుని తెరుచుకోగల స్విచ్చిలు అవి. ఇటువంటి, స్విచ్చిలు కంప్యూటరులో లక్షలు, కోట్ల సంఖ్యలో ఉంటాయి. అవి అన్నీ తీగలతో ఒకదాని కొకటి ఒక ప్రత్యేక పద్ధతిలో కలుపబడి ఉంటాయి. ఆ స్విచ్చి మూసుకుంటే దీపాలు వెలుగవు. అవి విద్యుత్ప్రవాహాన్ని వెళ్లనివ్వడంగాని, ఆపి వెయ్యడం గాని చేస్తాయి. ఈ కోట్లాది స్విచ్చి లన్నింటి మీదా అజమాయిషీ చేస్తూ ఒక గడియారం ఉంటుంది! గడియారం మొదటిసారి టిక్కుమన్నప్పుడు ఒక స్విచ్చి మూసుకుని మళ్లీ తెరుచుకుంది అనుకో. ఆ స్విచ్చికి తగిలించి ఉన్న తీగలోనుంచి విద్యుత్తు కొంచెం సేపు ప్రవహించి ఆగిపోతుంది. విద్యుత్తు కొద్దిసేపు ప్రవహించి ఆగిపోవడానికి "పల్స్" (Pulse) అనే ప్రత్యేకమైన పేరు ఉంది. దీనినే మరోలా చెప్పాలంటే స్విచ్చి మూసుకుని మళ్లీ తెరుచుకుంటే ఒక "పల్స్" ఏర్పడుతుంది. గడియారం రెండోసారి టిక్కుమన్నప్పుడు ఆ స్విచ్చి మరోసారి మూసుకుని మళ్లీ తెరుచుకుంది అనుకో. అప్పుడు మరో పల్స్ ఏర్పడుతుంది. గడియారం మూడవసారి టిక్కుమన్నప్పుడు ఆ స్విచ్చి మూసుకోనే లేదు అనుకో. అప్పుడు పల్స్ ఏర్పడదు. నాలుగవసారి టిక్కుమన్నప్పుడు మరో పల్స్ ఏర్పడిందనుకో. అప్పుడు తీగ చివర నిలచుని గమనిస్తున్న వారికి "పల్స్— పల్స్— లేదు—పల్స్" అని కనబడుతుంది. ఇటువంటి పల్సులు వేలూ, లక్షలూ, కోట్లూ ఒక స్విచ్చి నుండి మరో స్విచ్చికి తీగలకుండా ప్రవహిస్తూ ఉంటాయి. పల్స్ ఉన్నప్పుడు "ఒకటి" అనీ, పల్స్ లేకపోతే "సున్న" అనీ కంప్యూటరు భాషలో గుర్తు. ఈ రెండు గుర్తులే కంప్యూటరుకి ప్రాణం. వీటితో ఒక సంకేత భాష తయారు చేశారు. ఎంతెంత పెద్దసంఖ్యలనైనా ఈ రెండు అంకెలతోనూ వ్రాయవచ్చు. మనం మామూలుగా చేసే కూడికలు, తీసివేతలు, గుణకార, భాగహారాలు ఈ రెండు అంకెలతోనూ చేయవచ్చు. నిజానికి ఈ రెండు అంకెలతో చేయడమే సులభం. ఈ లెక్కలు చేయడానికి ఎక్కాలు భట్టీయం వెయ్యనక్కరలేదు. ఈ రెండు అంకెల సంకేత భాషను "బైనరీ సంకేతం" అనీ, "బైనరీ భాష" అనీ అంటారు. "బైనరీ" అంటే "జంట" అని అర్థం. రెండే రెండు అంకెల జంటను వాడుక చేశారు కనుక ఈ పేరు వచ్చింది. ఉదాహరణకు ఈ బైనరీ భాషలో 3433 అనేసంఖ్యను 110101101001 అని వ్రాస్తారు. కంప్యూటరులో ఇదే సంఖ్య పల్సుల రూపంలో బొమ్మ 1 లో చూపినట్లు ఉంటుంది.

మనం వాడుకునే సంఖ్యలలో కొన్నింటిని బైనరీ భాషలో ఎల్లా వ్రాస్తారో చూద్దాం.

| మన దశాంశ పద్ధతి | బైనరీ పద్ధతి |
|---|---|
| 1 | 1 |
| 2 | 10 |
| 3 | 11 |
| 4 | 100 |
| 5 | 101 |
| 6 | 110 |
| 7 | 111 |
| 8 | 1000 |
| 9 | 1001 |
| 10 | 1010 |
| 11 | 1011 |
| 12 | 1100 |
| 13 | 1101 |
| 14 | 1110 |
| 15 | 1111 |
| 16 | 10000 |

కూడికలు, గుణకారాలుచేసే పద్ధతి మచ్చుకి ఎలా ఉంటుందో చూద్దాం.

కూడిక: $0+0=0$

$0+1=1$

$1+0=1$

$1+1=0$ పై స్థానంలోకి 1బదిలీ అవుతుంది


గుణకారం: $0\times0=0$

$0\times1=0$


$1\times0=0$

$1\times1=1$

బైనరీ పద్ధతిలో లెక్కలు చేయడం చాలా సులభంకదూ? ఈ పద్ధతిని కంప్యూటర్లలో వాడడానికి మరో కారణం కూడా ఉంది. స్విచ్చి లన్నిటికీ రెండు స్థితులు ఉంటాయి. మూసుకోవడంగాని, తెరుచుకోవడంగాని పల్స్ ఉండడంగాని, లేకపోవడం గాని, అంతేకాని మధ్యే మార్గంలేదు. ఈ రెండింటిలో ఏదో ఒక స్థితిలో ఉండక తప్పదు. ఒక స్థితిని "1" అనీ రెండవ స్థితిని "0" అనీ ఊహించవచ్చు. సెకనులో పదిలక్షల వంతు వ్యవధిలో ఈ స్విచ్చిలు ఒకస్థితి నుండి మరో స్థితికి మారగలవు. సెకనులో పదికోట్ల వంతు వ్యవధిలో స్థితిని మార్చుకోగల స్విచ్చిలు కూడా ఇటీవల వచ్చాయి. అంటే సెకనులో పది కోట్ల సార్లు అటూ ఇటూ మారగలవు. కనుకనే సెకనుకి లక్షల కొద్దీ, కోట్ల కొద్దీ కూడిక, తీసివేత వంటి లెక్కలను ఇవి




(3వ బొమ్మ




చేయగలుగుతున్నాయి.

**కంప్యూటరులో అంతర్భాగాలు**

మనం అడిగిన ప్రశ్నను కంప్యూటరు ఏం చేస్తుంది? మనకు సమాధానం ఎలా అందిస్తుంది? లెక్కలు ఎల్లా చేస్తుంది? వీటికి సమాధానం కావాలంటే కంప్యూటరు లోని అంతర్భాగాలు, అవి చేసే పనులు అర్థం కావాలి.

కంప్యూటరులో ఐదు ముఖ్యభాగాలు ఉంటాయి. 1. అందుకునే భాగం (Input): మనం అడిగే ప్రశ్నను, మనం అందజేసే సమాచారాన్ని ఈ భాగం అందుకుంటుంది. 2. వెలువరించే భాగం (Output) : మనం అడిగిన ప్రశ్నకు జవాబును వెలువరిస్తుంది ఈ భాగం. జవాబు అంకెల రూపంలో ఉండవచ్చు. వ్రాతలో ఉండవచ్చు. గ్రాఫు రూపంలో ఉండవచ్చు. 3. స్మృతివిభాగం (Memory Unit). 4. గణనభాగం (Arithmetic Unit). 5. కంట్రోలు భాగం (Control unit).

మామూలుగా అంకెలను, వాటితో ఆ యంత్రం చేయవలసిన పనులను బహు వివరంగా సన్నని కాగితపు టేపు మీద వ్రాస్తారు. ఆ వ్రాయడం కలంతో కాదు. చిల్లులు పొడుస్తూ సంకేత భాషలో వ్రాస్తారు. ఆ చిల్లుల టేపు వందల కొద్దీ అడుగుల పొడుగు ఉంటుంది. ఇది బహు వేగంగా అందుకునే భాగంలో నుంచి పంపబడు తుంది. (వబొమ్మ) కంప్యూటరు ఆ చిల్లుల క్రమాన్ని పరిశీలించి, ఆ భాషను అర్థం చేసుకుని, పల్సులుగా మార్చి, ఆ విషయాల నన్నింటినీ స్మృతి విభాగంలోకి పంపించి, జ్ఞాపకం ఉంచుకుంటుంది. ఈ విషయాలు

అవసరమైనప్పుడు అవసరమైన చోటికి పంపబడుతాయి.

వెలువరించే భాగం ఇంచుమించుగా అందుకునే భాగానికి తలకిందులు. గణన భాగం లెక్కలు చేసి, జవాబును వెలువరించే భాగానికి అందిస్తుంది. పల్సుల రూపంలో

# ఆలోచించే యంత్రాలు

ఉన్న ఈ జవాబును మనకు అర్థమయే భాషలోకి మార్చి వెలువరిస్తుంది ఈభాగం.

స్మృతి విభాగం: దీని పని అల్లా మనం అందించే సమాచారాన్ని అంతా నిలువచేసి అవసరమైనప్పుడు అందించడమే. ఇది నిలువ చేసే సమాచారమంతా ఒకట్లూ, సున్నలూ మాత్రమే. టేపు రికార్డులో అయస్కాంతపు టేపు మీద మనం చేసే ధ్వనులన్నీ నమోదు అయినట్లే, ఇందులో ఉండే అయస్కాంతపు టేపు మీద పల్సు ఉన్నచోట ఒక గుర్తు పడుతుంది. పల్సు లేనిచోట ఖాళీగా ఉండిపోతుంది. ఈ టేపు మీద ప్రతి పల్సుకీ ఒక్కొక్క నిర్దిష్టమైన స్థానం ఉంటుంది. కావలసినప్పుడు టేపు రికార్డు నమోదు అయిన ధ్వనులను వినిపించినట్లుగానే, స్మృతి విభాగంలోని ఈ టేపు బహువేగంగా తిరుగుతూ తన దగ్గర ఉన్న సమాచారాన్ని అవసరమైనప్పుడు అందజేస్తుంది. ఒక అంగుళానికి 150 గుర్తులు పెడుతూ ఒక్కొక్క టేపు కోట్ల కొద్దీ గుర్తులను జ్ఞాపకం ఉంచుకోగలదు.

గణిత విభాగం సరిగ్గా ఏవిధంగా పని చేస్తుందో ఈ వ్యాసంలో తెలియ చెప్పడం కష్టం. బైనరీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ స్విచ్చిలు మూసుకుంటూ, తెరుచుకుంటూ కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం మొదలైన ప్రక్రియలన్నీ నెరవేర్చగల చిన్న చిన్న విడిభాగాలను తయారు చేసి ఈ గణిత విభాగంలో అమరుస్తారు ఇంజనీర్లు. అంకెలు వస్తూ ఉంటే, అంతకుముందుగానే ఆ వచ్చే అంకెలతో ఏదేమి చెయ్యాలో తెలియ చెప్పే ప్రత్యేక సంకేతాలు ఈ విడిభాగాలను చేరుకుని ఆజ్ఞాపిస్తాయి.

కంట్రోలు విభాగం: అన్నింటి కన్నా ముఖ్యమైనది. ఇదే మిగిలిన నాలుగు భాగాల మీద అజమాయిషీ చేస్తుంది. ఆర్కెస్ట్రాల వివిధ వాద్యాలను కంట్రోలు చేసే నిర్వాహకుని వంటిది ఇది. కంప్యూటర్ ఏమి చెయ్యాలో మనం చెప్పే సంగతులన్నీ ముందుగా ఈ కంట్రోలు విభాగాన్ని చేర్చుకుంటాయి. ఇదే మిగిలిన భాగాలు ఏయే పనులు ఎప్పుడెప్పుడు చెయ్యాలో తెలియజేస్తుంది. ఇక్కడి బొమ్మ 2 లో స్థూలంగా ఈ కార్యక్రమం అంతా ఎలా జరుగుతుందో చూపించాను.

(ఇంకా ఉంది)

# పుస్తక కాలం

## "లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు"

ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. అనువాదం: గిడుతూరి సూర్యం. 216 పేజీలు. వెల 1—50

తెల్లని కాగితంమీద, తప్పులు లేకుండా అందంగా ముద్రించారు. కాలికో బైండు.

పీడిత ప్రజానీకాన్ని సమైక్యపరచి, కార్యోన్ముఖులను చేసి, రాజరికంమీద భూస్వామ్యవ్యవస్థమీద పోరాటం నడిపించి, ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిసారిగా శ్రామిక ప్రజారాజ్యాన్నిస్థాపించి, మార్క్సిస్టు కలలు నిజంచేసిన మహా నాయకుడు లెనిన్ జీవితాన్ని గురించి అతనితో బాగా సాన్నిహిత్యం ఉన్నవ్యక్తుల జ్ఞాపకాలను ఇందులో పొందుపరచారు. అంతాబాగానే ఉందికానీ భాషలో జిగిలేదు. పాఠకుడిని చకచకా ఎదరకు తీసుకుపోగల పటిమ లేదు. అసలు రచన అనువాదమూ, కూడాలత్తిసర్దు పదును మెరుగులు తెచ్చుకునేలా ఉన్నాయి.

"ఆమె నిశ్చలబుద్ధి కలవ్యక్తి. ఐనా ఆమె ఎంతో ఉల్లాసంగానూ, స్నేహపాత్రంగానూ ఉండేది' వంటి అర్థంలేని వాక్యాలతో, "మహోద్యోగంతో ఎప్పుడూఆడుకునేది ఎవరయ్యా అంటేఅతని చెల్లెలు ఓల్గ", "ప్రజలకు హెచ్చరికపోనగిన ప్రథమపురుషుడు ఎవరయ్యాఅంటే ముందు చూచినట్టువంటి చెర్నిషేవ్‌స్కీ", "తనజీవితాన్ని ఎల్లా ఏర్పాటు చేసుకున్నడయ్యా అంటే ఒక్కవాడుకూడా అతనికి తిరుగబడి ఉండేదికాదు", "పిల్లలల్లరి చేష్టలను ముద్దుచేస్తూండేవాడు". వంటి చిత్రమైన వాక్యాలతో, "ఉన్మత్త సెనుతుపాను" వంటిదున్మారు పదాలతో, అడుగడుగునా కొటేషనులతో రచన కుంటిగిలబడుతోంది.

రష్యను పేర్ల ఉచ్చారణసరిగ్గాలేదు. ఆభాషలో "ఓ అని వ్రాసి "అ"అని పలుకుతారు. "ఏ"అ వ్రాసి "ఇ" అని పలుకుతారు, "వ్"అని వ్రాసి "ఫ్" అనిపలుకుతారు. రష్యాలో సమాజసంపర్కంలు అన్నప్పటికీ అనువాదకుడు ఈఉచ్చారణను పాటించకపోవడం న్యాయంకాదు. ఉదాహరణకి ఉల్యానోవ్ క్రాసోవ్, అబోల్నికోవ్, పిలాహోవ్, నాహోవంటి పదాలను ఉల్యానవ్, క్రాసవ్, అబోల్నికవ్, పిలాహవ్, నవ—అని వ్రాయాలి.

"లెనిన్ తండ్రి దివంగతుడయ్యాడు"అని వ్రాశారు. దివంగతుడయ్యాడుఅనే మాట ఉన్నత్కాన్ని ప్రచురించిన రష్యనులకళ్ల బడి ఉండదు. లేకపోతే ఆ మాటను వాడు తప్పకుండా తొలగించి ఉందురు.

"లెనిన్ వస్కాపౌరవ్‌లో చేరెను" అని ఉంది. రష్యను మూలంలో వస్కాపౌరవ్ అనేతరగతి లేదు. సుజెర్నియా, జిమ్నాజియం వంటిరష్యన్ పదాలకు అర్థం చెప్పకుండా యథాతథంగా వాడేశారు. మూలంలోని గేయాలకు తెలుగు అనువాదం బాగులేదు. అంతకన్న వచనంలో తాత్పర్యం వ్రాసి ఉంటే బాగుండేది. "వలోద్య" అనేమాట "వ్లాదిమిర్"కి హ్రస్వరూపం అని చెప్పకుండానే మధ్యలో హఠాత్తుగా వాడేస్తే అర్థం అవడం ఎల్లాగా? అధ్యాయాలలో అతి చిన్నపాటి కమ్మిక వివరణ ఇవ్వడం లేదు.

మొత్తం మీద పుస్తకం అంతా చదవడానికి చాలా ఓపికకావాలి. ఇంకపోతే, లెనిన్‌మీద అమితమైన భక్తి ఉండి 'రచన ఎల్లాఉంటేఏం? విషయం కదాకావలసినది.' అనుకునేవారికీ, ఖరీదు తక్కువ కదా ఏదో పుట్టినరోజుకైనా బహుమతి ఇవ్వొచ్చు అనుకునే వారికే అయితే ఇది బాగానే ఉంటుంది.

—హిమబిందు

## "నా విశ్వవిద్యాలయాలు"

రచన: మాక్సిమ్ గోర్కీ. అనువాదం: గిడుతూరి సూర్యం. ప్రగతి ప్రచురణాలయం, మాస్కో, 170 పేజీలు. వెల: 1—40.

తెల్లని కాగితంమీద ముద్రించిన ప్రింటు కాలికో బైండు. గెటప్, అందంగా ఉంది. విశ్వ విఖ్యాత





## పుస్తకావళి

రష్యన్ రచయిత అలిక్సీయ్ మక్సిమవిచ్ గోర్కీ వ్రాసుకున్న స్వీయ చరిత్రలో "నా విశ్వ విద్యాలయాలు" అన్న ఈ సంపుటం మూడవది. విశ్వ విద్యాలయంలో చేరి ఉన్నత విద్యాభ్యాసం చెయ్యాలనే ఆశతో కజాన్ పట్టణం చేరిన గోర్కీకి జీవితమే ఒక మహా విద్యాలయమై ఎన్నెన్నో పాఠాలు నేర్పింది. ఎంతో అనుభవాన్ని సమకూర్చిపెట్టింది. వేశ్యలు, తిరుగుబోతులు, దొంగలు, నేలమాళిగలలో మగ్గే శ్రామికులు, విద్యార్థులు ...... మొదలైన అనేక జనుల జీవితాలను ఎంతో నిశితంగా పరిశీలించాడు. ఆనాటి సామాన్య ప్రజల జీవితాలను గంగా ప్రవాహంవంటి చక్కని శైలిలో మన కళ్ళకు కట్టినట్లు చెప్తాడు.— "అవి పచ్చివిశీల సమయాలు", "నేను చేసిన అంతిమ నిర్ణయాలను నేనే నమ్మలేకపోయాను" వంటి స్వల్ప దోషాలను తప్పిస్తే అనువాదం సరళంగా చక్కగా ఉంది.

—హిమబిందు

## యువజ్యోతి

శ్రీ వాసుదేవరాజా ప్రధాన సంపాదకత్వంలో వెలువడిన మాసపత్రిక యువజ్యోతి ఆవిష్కరణ సంచిక మా కార్యాలయం చేరింది.

ప్రారంభ సంచికైనా పాఠకుని ఆకట్టుకునే రీతిలో చక్కని కథలు, గేయాలు, వ్యాసాలు, పిల్లల కథలు, వనితావనం, ప్రముఖ సినిమానటుని వ్యాసం వెండితెర వివరాలు, మొదలైన వాటితో చక్కగా రూపొందింపబడింది. అక్కడక్కడ కార్టూన్లు, జోక్స్ వేయటం బాగానే ఉన్నా కథలను ఉదహరిస్తూ బొమ్మలు వేయించినట్లైతే మరింత బాగుండేది. వచ్చే సంచికలో ఈ లోటును సంపాదకులు పూర్తి చేయగలరని ఆశించవచ్చు. అందమైన ముఖచిత్రం ముద్రణ కూడా చక్కగా ఉంది. యాభై పైసలు వెల ఈ మాసపత్రిక సంవత్సరచందా ఆరురూపాయలు. కాపీలకు: మేనేజర్, యువజ్యోతి పబ్లికేషన్స్, కొవ్వూరు. ప. గో. జిల్లా.

## గిరిరావు గేయాలు

గేయ సంపుటి: రచన: శ్రీ యడవల్లి రత్నగిరిరావు, 56 పేజీలు, వెల ఒకరూపాయి, ప్రతులకు డాక్టర్ యేడవల్లి రామకృష్ణ, మారిస్‌పేట, తెనాలి.

ఆధునిక సమాజంలో గేయకవిత బాగా వెలుగులోకి వచ్చింది. సున్నితమైన భావాలను చక్కని పదజాలంతో వేర్పుగా చదువరికి తెలియజెప్పటమే గేయరచన ముఖ్యోద్దేశం. సంఘంలోని దురాచారాలను మానవత్వం నానాటికీ ఎలా దిగజారి మనిషికి ఉన్నవిలువ ఎలా క్షీణిస్తోందో రచయిత తమ గేయాలద్వారా పాఠకులకు తెలియచెప్పారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, సంఘంలోని విజృంభిస్తున్న చీడపురుగులను సమూలంగా తొలగించి నవజీవనాన్ని సృష్టించుకోవాలని చాటిచెప్పారు. మానవత్వం వ్యక్తిత్వం, ఆత్మగౌరవాలను ఏపరిస్థితిలోనూ వీడరాదని ఉద్బోధించారు.

—మాధవ్

# ముఖచిత్ర సుందరి

# దేవిక

"జీవితం కేవలం గులాబీల పాన్పు కాదు గులాబీల అన్వేషణలలో ఎన్నో ముళ్ళు గుచ్చుకొంటాయి జీవితంలోనూ అంతే ఆనందాన్ని చేరుకోవాలంటే కష్టాలనే మెట్లు ఎన్నో ఎక్కాలి" అంటుంది ప్రసిద్ధ నటి దేవిక, తన పాతరోజుల జీవితపు అనుభవాలను గుర్తుచేసికొంటూ!

దేవిక తొలినుంచీ ఎంతో ఆసక్తికరమైన జీవితాన్ని గడిపింది. ఆవిడజీవితం నిండా ఎన్నో వృతాలు లోకసూత్రాలు ఇమిడి వున్నాయి.

సినిమా తారలాగా ఆవిడ జీవితాన్ని ప్రారంభించటం కూడా చాలా చిత్రంగానే జరిగింది. ప్రమీలపేరుతో యీగడ్డన పెరిగిన ఆమె ఒక్కసారిగా తనపేరు 'దేవిక'గా మారిందని, యం. ఎం వి వారు తొలిచిత్రాన్ని నిర్మిస్తూ, యిలా మార్పు చేశారని నవ్వుతూ చెప్పింది పేరు మార్చి కొత్తపేరు పేపర్లో అచ్చయేవరక తనపేరు మారినట్లు, తనకేతెలియదట!

'దేవిక' అనేపేరు తనకెంతో అదృష్టాన్ని తెచ్చిందని, తనజీవిత గమనాన్ని మార్చివేసిందనీ తృప్తిగా చెప్పుకొంటుంది దేవిక. యం ఎ వి. "మొదలాళి" చిత్రంతో వెండితెరకు వచ్చిన దేవిక యీనాడు ఎన్నో తమిళ, తెలుగు చిత్రాల్లో నటించింది ఆమె నటించిన "మొదలాళి"చిత్రం ఎంతో విజయవంతం అయింది అలాగే, తెలుగులో ఆమెనటించిన తొలిరెండు చిత్రాలు శాంతినివాసం, శభాష్‌రాముడు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఆతరువాత ఆమె ఒక చక్కని నటిగా దక్షిణాది సినిమా ప్రపంచంలో ఒకనిశ్చలమైన స్థానాన్ని సంపాదించుకొన గలిగింది.

తానునటి కావాలని, తారాపథాన్ని చేరుకోవాలని తానెన్నడూ ఊహించలేదని, కనీసం ఆశించలేదని నటి దేవిక చెపుతుంది. చదువుకొనేరోజుల్లో యిలా 'నటి' కావాలనే ఆశ ఆమెకెన్నడూ లేదుకాని, క్రమేణా మదరాసు లోని లేడీవెల్లింగ్టన్ పాఠశాలకువచ్చి, అడపాదడపా నాటకాల్లో పాల్గొనటం మొదలెట్టాక యిందుకు సంబంధించిన ఆశలు మొలకెత్తాయి

ఈనాడు ఆమెకు తెలుగులో వుండే అవకాశాలను గురించి ప్రశ్నిస్తే, తృప్తికరమైన జవాబేనస్తుంది - మానాపురం అప్పారావు దర్శకత్వాన తయారవుతున్న "తారాశశాంకం"లో ఆమె తార చంద్రుణ్ణి మోహించిన ముగ్ధగా ఆమె యిందులో చక్కని నటన ప్రదర్శిస్తోంది. (తమిళంలో పేరుపొందిన "చిత్తి"చిత్రంలో తెలుగులో ఆమె నాయిక యం. ఎ. తిరుముగం అధ్వర్యాన తయారవుతున్న మరో తెలుగు చిత్రం (తమిళంలో కుటుంబ తలైవర్) లో ఆమె నాయిక. ఇవిగాక, తమిళంలోనే శివాజీ, ముత్తురామన్ ప్రభృతులలో ఆరుచిత్రాలలో నటిస్తోంది. ఒక మలయాళచిత్రం, ఒక హిందీ చిత్రంలో కూడా ఆమె నాయిక.

ఇతర రంగాలలో మంచి ప్రాభవాన్ని పేరు ప్రతిష్ఠలను సంపాదించినా, దేవికకు తెలుగు వారన్నా, తెలుగుదేశం అన్నా ఆసక్తి ఎక్కువ. ఆ ఆసక్తితోనే శ్రీ ఎన్. టి రామారావుతో 'దేశరక్షణ నిధికి' రాష్ట్రంలో పర్యటనలు చేసి, విశేషమైన వ్యయ ప్రయాసల కోవర్చి, కొంత నిధిని ప్రోగు చేయగలిగారు తెలుగులో చిత్రాలోనే ఎక్కువ నటించాలని నాటి దేవికఆశయం.


నటిగా ఒకస్థానాన్ని సాధించిన దేవిక, గృహస్థాశ్రమం ఎప్పుడు స్వీకరిస్తుంది ? ఆదేవిషయం అడిగితే "త్వరలోనే పెళ్ళిచేసికొందామని వుంది సరిగ్గా నాకు తగినవ్యక్తి లభించిననాడు తప్పకుండా చేసికొంటాము"

మరి, ఎక్కడున్నాడో అతను?

—ప్రకాశం ●



విరామం



విలాసం

(ఫొటోలు మాణిక్యత్యాగరాజన్)

Edited Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6&7 Thambu chetty Street Madras-1. Phones Editorial, 21747, Other depts; 29766. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



శారద